ప్రకటన

శ్రీ

ధన్వంతరివిజయము

ఇది

హరిప్రసాద లబ్ధవైద్యవిద్యాధురీణుఁ

డగు

చినబైరాగియోగి విరచితము.

కృష్ణాజిల్లా ఏలూరు, బుక్కుసెల్లరు,

కర్రా వేంకటరత్నముచే

రాజమండ్రి

శ్రీవిద్యానిలయముద్రాక్షరశాలయందు ముద్రింపించి

ప్రకటింపఁబడెను.

మూఁడవకూర్పు, 1000 ప్రతులు.

1919

దీని వెల 8 అణాలు.

ప్రథమ పీఠిక.

ఆర్యులారా !

ధన్వంతరి విజయమను నీపురాతనగ్రంథమును లోకోపకారార్థము ముద్రించి ప్రకటింపఁదలకొంటిని.

ఇందుగల యోగములన్నియును ప్రసిద్ధములును, వైద్యులకెల్లరకు సులభసాధ్యముగా నుండుటయేగాక ప్రతిపట్నములోను, పల్లెటిగ్రామముల యందును గలవైద్యేతరులుగూడ దీనిననుసరించి యౌషధములన్నియు ప్రశస్తముగా తయారుచేసికొనుటకును, దీనివలన నమితమగు లాభమునుగూడఁబొందుటకును వీలుగలిగియున్నది.

బసవరాజీయము, చింతామణిమొదలగు సద్గ్రంథములెంతెంతయుపకారములుగానున్నవో ఈగ్రంథమును, అంతయుపకారిగానున్నను గ్రంథము వెలయధికమయినచో సర్వజనసాధారణముగా విలుచుటకు వీలుండదనుతలఁపుతో బహుస్వల్పక్రయమునకే చిక్కునట్లు ఏర్పరచియున్నాను.

ఈగ్రంథము నాలుగాశ్వాసములుగా చక్కని వివరములతో వ్రాయబడియుండుటయేగాక, సుబోధముగా నుండునట్లు తాత్పర్యముగూడ వ్రాయబడియున్నది.

ప్రతిదినమును అనేకౌషధములఁ దయారుచేయుచుండు వైద్యులకుఁ జెప్పవలసినది లేకున్నను నవీను లీయోగములంబట్టి యౌషధములు చేయునప్పుడు రసవిషగంధకాదుల శుద్ధులుమాత్రము జాగ్రతగాఁ జేసిమఱియు వాడుకొనవలెనని కోరుచున్నాను.

ఇట్లు, విధేయుఁడు,

కర్రా వేంకటరత్నము.

ద్వితీయముద్రణ పీఠిక.

భారతదేశసోదరులారా !

మనదేశమునఁ బూర్వము పెక్కండ్రు వైద్యశాస్త్రనిపుణతవడసి యమోఘప్రయోగములగు నౌషధరాజములను గ్రహించి స్వదేశసోదరులకు దేహారోగ్యలబ్ధినిఁ గలుగఁజేయుచుండెడివారు తమతరువాత నుద్భవించువారలకుపయుక్తములగునటు లనేక వైద్యగ్రంథరచనముగూడఁ గావించిరి. ఇప్పుడాంగ్లేయప్రభుత్వసౌకర్యములలో నొకటియగు ముద్రణాయంత్రసహాయమునఁ బూర్వకవిరచితవైద్యగ్రంథములలో ననేకములు ముద్రితములయి బహుజనకరస్థములయి యలరుచున్నవి. కాని గ్రంథబాహుళ్యభీతిచేతను నిరక్షరకుక్షిత్వము చేతను పండితులుఁ బామరులుగూడ నాపుస్తకములవంకఁ జూడక స్వేచ్ఛావృత్తిని వైద్యములు నడుపువారు పెక్కురుగలరు. అందుచేత వైద్యాపేక్షితులగు గృహస్థులకు మిక్కిలిచెఱుగు సంభవించుచున్నది. ఈయోగివర్యుఁడగు చినబైరాగిచే రచియింపఁబడిన యీ "ధన్వంతరివిజయ" మను గ్రంథరాజము ప్రతిగృహమున నొక్కొకటి వెలసినచో నవిద్యావైద్యులవలని బాధతప్పుటయేగాక స్వయముగా రోగరహితమును గావించుకొనుట కీగ్రంథమే వైద్యుఁడుగా నుపయోగపడును. ఇట్టియుపయోగకరమగుపుస్తకమును బునర్ముద్రణములోనికిఁ దెచ్చిన కర్రా వేంకటరత్న మెంతయు స్తుతిపాత్రుఁడు. కవిత్వముననచ్చటచ్చట దోషములున్నను విషయములు బాగుగా వ్యక్తీకరింపఁబడినవి.

ఇట్లు బుధవిధేయుఁడు

కాశీనాథుని వీరమల్లయారాధ్యుఁడు.

ఏలూరు.

ఓమ్.

శ్రీ సద్గురవేనమః.

మ. అమనిన్మర్త్యుల మ్రొక్కులందిదయతో నారోగ్యమున్ లోకబాం
ధవుఁడై యిచ్చుచు దవ్వుఁజెందియుఁ సమిత్రఖ్యాతిఁ బెంపొంది వేఁ
డివెలుంగుంగల దయ్యమయ్యుఁ బరిపాటి స్నీతలాంభఃప్రదుం
డవు నారాయణమూర్తిఁ బ్రోచెడిని నిత్యంబుగ్ జగచ్ఛత్రుఁడై.

శ్లో. గురుర్బ్రహ్మ గురుర్విష్ణు ర్గురుర్దేవో మహేశ్వరః,
గురుస్సాక్షాత్పరబ్రహ్మ తస్మై శ్రీగురవేనమః.

మంత్రము.

ఏవంగుణవిశేషణ విశిష్టాయాం శుభతిథౌ, గోత్రస్య, నామధేయస్య ఆయుష్యాభివృద్ధ్యర్థం శ్రీసూర్యనారాయణ నమస్కారం కరిష్యే.

శరీరే వర్తమాన వర్తిష్యమాణ వాతపిత్త కఫోద్భవ నానాకారణ జ్వర, క్షయ, కుష్టు, శూలాతిసార, పాండు, ధాతుక్షయ, వ్రణ, మేహ, భగంధరాదిసమస్తామయ నిబర్హణార్థం హరిహరనామాత్మక త్రయీమూర్తయే భాగవతే ఛాయాసమేత శ్రీసూర్యనారాయణ నమస్కారం కరిష్యే.

శ్లో. ధ్యేయస్సదా సవితృమండలమధ్యవర్తీ నారాయణస్సరసిజాసనసన్నివిష్టః.
కేయూరవాన్ మకరకుండలవాన్ కిరీటహారీ హిరణ్మయవపుర్ధృతశంఖచక్రః.

శ్లో. భానో భాస్కరమార్తాండ చండరస్మి దివాకర,
ఆరోగ్యమాయుర్విజయం శ్రేయః పుత్రాంసి దేహి మే.

శ్లో. ఆదిదేవనమస్తుభ్యం ప్రసీదమమభాస్కర,
దివాకర నమస్తుభ్యం ప్రభాకర నమోస్తు తే.

మంత్రము.

మిత్ర, రవి, సూర్య, భాను, ఖగ. పూష, హిరణ్యగర్భ, మరీచయేనమః, ఆత్మప్రదక్షిణనమస్కారాన్ సమర్పయామి.

మూలము.

హ్రాం, హ్రీం, హ్రూం, హ్రైం, హ్రౌం, హ్రః, శ్రీఛాయాపద్మినీఉపాసమేత శ్రీసూర్యనారాయణ పరబ్రహ్మణేనమః. నమస్కారాన్ సమర్పయామి

౧౦౮ సారులు జపముచేయవలెను.

విషయసూచిక.



ప్రథమాశ్వాసము.

ద్వితీయాశ్వాసము.

తృతీయాశ్వాసము.


చతుర్థాశ్వాసము.



శ్రీ

శుభమస్తు.

ధన్వంతరివిజయము



ప్రథమాశ్వాసము.

ఇష్టదేవతాప్రార్థనము.

సీ. శ్రీవిష్ణుమూర్తిని సేవజేయుచునుందు శరణుజొచ్చితినయ్య శంబునకును
బ్రహ్మదేవుని నెప్పుడు బ్రార్థనజేసెద విఘ్ననాయకుపూజ విడువకుందు
ధన్వంతరిపదముల్ తప్పక గొల్చెద మ్రొక్కెద నశ్వినులకు మోదమలర
సకలలోకకవుల సన్నుతిజేసెద భారతి నిను చాల బ్రస్తుతింప

గీ. శబ్దశాస్త్రంబు ఛందస్సు చదువలేదు, సన్మతిని నన్ను రక్షించు నెమ్మనమున
చిత్తగింపుము మనవిని శీఘ్రముగను, వాక్కుదయ చేయుమమ్మ యోవాణివేగ

తా. శ్రీమన్నారాయణమూర్తిని సదా సేవజేయుచు న్నాను. ఓసాంబశివమూర్తీ నీకు శరణుజేయుచున్నాను. ఓ బ్రహ్మదేవ నిన్ను ఎల్లప్పుడును నేను ప్రార్థనజేయుచున్నాను. ఓవిఘ్నేశ్వరుడా నీపూజవిడువకుండ జేయుచున్నాను. అయ్యా ధన్వంతరీ తమపాదములు తప్పకుండ గొల్చుచున్నాను. ఓ అశ్వినీ దేవతలారా తమకు నేను మహాసంతోషముగా మ్రొ

కున్నచున్నాను. సకలలోకములయందు వెలసియుండు ఓకవీశ్వరులారా మిమ్ము నేను స్తోత్రములు జేయుచున్నాను. ఓసరస్వతీదేవీ నిన్ను అనేకవిధముల ప్రస్తుతిజేయుచుంటిని. శబ్దశాస్త్రములును ఛందస్సును చదువుకొనలేదు. నిన్ను నమ్మియున్న నన్ను రక్షింపభారము నీదేసుమా నామనవి చిత్తగింపుమమ్మా ఓసరస్వతీదేవీ నాకు వేగమే శబ్దములు దయచేయగదమ్మ.

సీ. శ్రీయాంజనేయ మీచరణముల్ నమ్మితి సరగున రావయ్య శరణుశరణు
ఏవేళ నీపూజ నెడబాయకున్నాను సరసనేయుండుము శరణుశరణు
శతయోజనములుగల్గు శరనిధిదాటిన శంకరాంశోద్భవ శరణుశరణు
వజ్రశరీరనిన్ వదలకకొల్తు విచారముల్ దీర్పుము శరణుశరణు

గీ. ఎన్నవశమె నీమహిమంబు లెవరికైన, పరమపావన వేగనా పాపములను
పారదోలుము రక్షింపు పవనతనయ, ఆదరింపుము నాతండ్రి యాంజనేయ

తా. శోభనయుక్తుఁడవగు హనుమంతుడా నీపాదపద్మములు నమ్మియున్నాను. వేగముగా రావయ్యా నీకు శరణు జేయుచున్నాను. ఎల్లప్పుడు నన్నెడబాయకుండ నుండవలయును. నూరుయోజనములదూరము గలుగునట్టి సముద్రముదాటిన నీవు ఈశ్వరాంశాసంభూతుడవు గనుక తమకు శరణు జేయుచున్నాను. వజ్రదేహముగలవాడవై వెలయు నిన్ను విడువకుండ పూజజేయుచున్నాను. చింతలడగింపవలయునని నీకు శరణుజేయుచున్నాను. మీయొక్క ప్రభావము ఎవరును కనుగొనలేరు పావనమూర్తివి నాపాపముల బారదోలవలసినది ఓపావనమూర్తీ వాయుకుమారుడా నన్ను రక్షించవలసినది నన్ను దయచూడవలసినది ఓఆంజనేయ.

2. వంశానుక్రమణిక.

సీ. శ్రీలక్ష్మిపురముతో చెలగుచు సమముగా రాణింపుచును సూర్య రావుపురము
బ్రాహ్మణక్షత్రియ వైశ్యశూద్రులుచాల పాడిపంటలచేత భాసురముగ
నాపురంబుననున్న యమరంగ నోర్భాగ బావాజిమల్కాజీ భ్రాజితముగ
బహుకాలమునకును బావాజి కొమరుడై యుదయించె నొక్కడీయుర్వి లోన

గీ. పేదగొల్లయనుచును పేరుపెట్టి, పిలిచిరా తలిదండ్రులు ప్రియముగాను
సరసముగ బెంచినారయ్య చక్కగాను, ప్రజలుసంతోషమందగా ప్రబలమయ్యె

తా. శ్రీమహాలక్ష్మిపురముతో చెలగుచు సమముగా ప్రకాశించుచున్నటువంటి సూర్యరాయ పాలెములోను బ్రాహ్మణులును రాజులును కోమట్లును శూద్రులును చాల పాడి పంటలునుకలిగి ప్రకాశించుచుండును. ఈసూర్యరాయపురము లో కాపురమున్నటువంటి దూదేకుల బావాజీసాహెబు మల్కా-జీసాహెబు యిద్దరు అన్నదమ్ములు ఒప్పుచున్నారు. కొంతకాల మునకు బావాజీసాహెబునకొక కుమారుడు పుట్టినాడు. బిడ్డలు బ్రతుకనందున గొల్లవాని పేరుపెట్టినారు. గొల్లడని పిలుచు చుండ వారును తలిదండ్రులును సమస్తమైనవారును సంతోషము పొందగాను ప్రఖ్యాతిగలవాఁడయినాడు.

సీ. గొల్లనామంబని కొద్దిసేయగరాదు సోమతేజము మోము సొగసువాఁడు
సారసదళముల సరియైన నేత్రముల్ క్రముకభూజముబోలు గళమువాఁడు
ఇంద్రచాపముబోలు నింపైన కన్బొమల్ పొడవైనబాహులిం పొందువాఁడు
సవరైనవక్షము చక్కని దేహమ్ము పసమించుపాదముల్ బరగువాఁడు

గీ. విష్ణుడీరూపుజేసెను వీనికెపుడు, దానధర్మములందును దాతకర్ణుఁ
డప్పయప్పలపాదంబు లతిముదమున, పూజచేయుచున్నాడు పుణ్యుడితఁడు

తా॥ గొల్లవానిపేరని కొద్దిసేయవలదు. చంద్రునితో సమానమయినవాడు. తామరరేకులవంటి నేత్రములు కల వాడు. పోకవృక్షముతో సమానమైన కంఠముగలవాడు. ఇంద్రుని వింటిబద్దతో సమానమైన కనుబొమ్మలుకలవాడు. పొడవైనచేతులవాడు. నున్నైనటువంటి రొమ్ముగలవాడు. కాంతిగలిగినటువంటి పాదములుగలవాడు. విష్ణుమూర్తి వనిరిం. ఈరూపమును కలుగజేసినవాడు ధర్మమున కర్తుడు అనిపించు కొన్నవాడు. తల్లిదండ్రుల పాదపూజచేసిన పుణ్యాత్ముడు.

సీ॥ పుణ్యాత్ముగొల్లకు పుత్రులిద్దరమును పొడమితిమయ్య యీపుడమిలోన
ప్రేమతోబైరాగి పేరునుబెట్టియు పోషించినారు సుభోగములను
చదువుశాస్త్రములును చదివెనునాయన్న యేమిచదువును నేనెరుగలేదు
పరగనొక్కటపూరివచ్చియు ననుజూచి వైద్యయోగముచెప్పె వైనముగను
గీ॥ తెనుగుగాజేయుమనిచెప్పె తేజముగను, జెప్పుమనగను జెప్పితి చెలఁగ జగతి
చిన్నబైరాగిచెప్పిన సీసములకు, తప్పులనుదిద్దువారలే దలియుదండ్రి.

తా॥ పుణ్యాత్ముడయిన గొల్లకు కుమాళ్ళు యిద్దరము ఓపుణ్యాత్ములార పుట్టినాము. ఈభూమియందు బిడ్డలు బ్రతుకో నందున మాయిద్దరికిని పెదబయిరాగి చినబయిరాగియని పే ర్లుంచి మహాభోగముగా పెంచినారు. చదువుశాస్త్రములు మా అన్నగారు చదువుకొన్నవాడు. నేను చదువుకొనలేదు. ఒక నాటిరోజున శ్రీమహావిష్ణువు నన్నుజూచి వైద్యయోగమును చెప్పినాడు. వయినముగా జెప్పుమనిరి గనుక చెప్పినాను. చిన బయిరాగిచెప్పిన సీసపద్యాలకు వీటిలోతప్పులు దిద్దినటువంటి వారు తల్లిదండ్రులు.

3. అంతర్గతవిషయములు.

సీ. మాతాతతండ్రి మాజననమువిూకు జనులార జెప్పితి జగములోన
ఆయిదుప్రాణంబులు నష్టధాతువులును నవనిలో వ్యాధులా యజుడుచేసె
వైకుంఠవాసుడు వైద్యుడైజన్మించె రుద్రుడౌషధమాట రూఢిగాను
ముగ్గురుమూర్తులు మూలమైదేహాన నాదుకయుండిరి యఖిలమునకు
గీ. ఇన్నిగల్పించినారయ్య యిలనువిూద, వారిమహిమెన్న యెవరికివశముకాదు
గానరాకుండనున్నారు కలియుగమున, బుద్ధిచేతను చూడుడీ బుధులువిూరు.

తా. మాతాతగారి జన్మమును మాతండ్రిగారిజన్మమును మాజన్మమును ఓమానవులారా తమతో చెప్పుకొని యుంటిని. ఈభూమియందు అయిదు ప్రాణాలును ఎనిమిది ధాతువులును ఈభూమియం దున్నరోగాదులు బ్రహ్మదేవుడు చేసినాడు. శ్రీమన్నారాయణుండు వైద్యుడై జన్మించినాడు. ఈశ్వరుడు ఔషధమైనాడు ముగ్గురుమూర్తులును మూలమునై అఖిలప్రాణములకు ఆధారమైయున్నారు. ఇన్ని కల్పనచేసి యున్నారు. ఈభూమియందు వారిమహిమలు ఎన్నుటకు ఎవరికివశము కాదు. ఎవరికిని కనుపించకుండనున్నారు. ఈకలియుగమున పెద్దలకు బోధపడును. తెలియనివారికి తెలియదు.

సీ. వసుధభిషజులు ధన్వంతరివిజయము వినరయ్యవిూరును విన్నపమును
నాలుగాశ్వాసము లోలిమైజెప్పెద ముందుమావంశము ముదముమీర
అష్టధాతువులును నఖిలరోగాదులు మరిద్వితీయాశ్వాసమందు సరగ
శుద్ధులు భస్మముల్ సూటిమార్గమ్ములు మూడవదానిలో ముఖ్యముగను
గీ. అన్నిరసములుగూర్చుక యౌషధములు, నాలుగవదాని యందునుసతులువిూకు
ఆదరించుడి యీకథ నధిపులార, విష్ణుబైరాగితో బల్కె విశదముగను.

తా. ఈభూమియందున్నటువంటి వైద్యులయినవారు ఈధన్వంతరివిజయమను గ్రంథము వినరయ్యా మనవిజేయుచున్నాను. నాలుగుఆశ్వాసముల గ్రంథము జెప్పుచున్నాను. ముందుగా మావంశ మొకయాశ్వాసము ఎనిమిదిధాతువులును సమస్తమయినటువంటి రోగములును రెండవయాశ్వాసములో చెప్పియున్నాను. శుద్ధులును భస్మములును యింకను కొన్నిమార్గములును మూడవయాశ్వాసమునఁ జెప్పుచున్నాను. సమస్తమైన రసాలును గూర్చుకొని ఔషధములుచేయు ప్రకారములు నాలుగవయాశ్వాసములో జెప్పుచున్నాను. ఓవైద్యులారా శరణు జేయుచున్న నాకథయంతయు మీకు అనుకూలించవలయును. అన విష్ణుమూర్తి బైరాగితో బలికినాడు.

ఇది బైరాగిచేసిన ధన్వంతరివిజయమునఁ బ్రథమాశ్వాసము.

ద్వితీయాశ్వాసము.

---

4. నాడీవివరము.

సీ. అవనిలోవైద్యులా నందరువినరయ్య విన్నపమొక్కటి వీనులలర
అష్టనాళ్లనుమీర లమరంగవీక్షించి యానతిసేయుడీ యాత్మమునను
సాధ్యమసాధ్యమా సంకటమునురోసి యౌషధంబిచ్చిన హరియుమెచ్చు
శాస్త్రయుక్తముగాను సల్పనివైద్యుడు యమలోకవాసియైయందెయుండు
గీ. నాదుమాటలునిజముగా నమ్ముడయ్య, తప్పుగలిగినవారిని దండధరుడు
శిక్షజేయుచునున్నాడు శీఘ్రముగను, విష్ణుబైరాగితోబల్కె విశదముగను

సీ. ధర్మాత్ములైనట్టి ధన్వంతరులకెల్ల మనవిజేసెదను సామాన్యులార
వాతంబునకురక్త వనజాసనుండును పీతాంబరుడురక్తపిత్తమునకు
సరగశ్లేష్మమునకు శంభుండురక్తయు ముగ్గురుమూర్తులు ముదము మీర
నెనుబదినాలుగా నెన్నికలతులు ప్రాణులకల్పించె ప్రాజ్ఞులలర
గీ. తెరలలోపలగూడుక తెలియకుండ, ప్రీతిమలాడింపుచున్నాడుప్రాణికోట్ల
తత్వవైద్యులకిదియును తథ్యమనుచు, విష్ణువైరాగితోజెప్పె విశదముగను

5. వాతధాతుపరిక్ష.

సీ. వినరయ్యవైద్యులు విన్నపమొక్కటి వాతధాతువుయొక్క వరుసమీరు
ప్రథమాంగుళీతుకిరింద పరికించిచూడుడీ యేకచిత్తంబున నెంచిమీరు
పుట్టలలోబ్రాకు భుజగంబుపగిదిని తాంబేలులాగున తారుచుండు
జలములలోనుండు జలచరంబనుజల్గ నాలుగురీతుల నడచునెపుడు
గీ. తెలివిగాజూచువారికి తేటపడును, శాస్త్రమెఱుగని వైద్యము సల్పరాదు
మూఢవైద్యులకెప్పుడు ముక్తిలేదు, విష్ణువైరాగితోజెప్పె విశదముగను.

తా. వినరయ్యా వైద్యులారా మనవి నాధాతువు యొక్క ప్రకారము మొదటి వ్రేలిక్రిందను పరీక్షజేసి యేకచిత్తము అనగా స్వస్థచిత్తమున జూచునది. పుట్టలలోబ్రాకు సర్పమువలెనగునవి తాంబేలునకువలె నగునవి తారుచుండును నీళ్లలో తిరుగుచుండునటువంటి జలగవలెను ఈచెప్పిన నాలుగు విధాల నడతల నడుచుచుండును. గ్రహించుకొనగలవారికి కనుపించియుండును శాస్త్రము చదువుకొనినవారు వైద్యముసేయ రాదు మూఢవైద్యులకు బరలోకము లేదని విష్ణువైరాగితో సెలవిచ్చెను.

6. పైత్యధాతుపరీక్ష.

సీ. ప్రియముగావినరయ్య పిత్తధాతువిధము పెద్దవ్రేలికి క్రింద పెనగుచుండు
మండూకములవలె మరిమరివచ్చుచు శ్రీపికంబులుగూయు శీఘ్రముగను
పురవకాకమునెప్డు పురమున నెగయుచు లావుకపక్షియు లఘుతనుండు
ఘనులైనవైద్యులీగతులు గ్రహించి యౌషధమీయనాయువు చాలపెరుగు
గీ. జనులతత్వంబుదెలియక సల్పవైద్య, మాయమునికడదూతయు నతడెయితడు
నరకమునబడుదురు వీరలరయతుదకు, విష్ణుబైరాగితో జెప్పె విశదముగను.

తా. సంతోషముగా వినరయ్యా పైత్యధాతువుయొక్క ప్రకారము మధ్యవ్రేలిక్రిందను పెనిగా నడచుచుండును. కప్ప వలె నెగసి యెగసి నడచుచుండును. ఆడుకోవెలవలె కూయు చున్నట్లు నడచుచుండును, పోతుకాకి పురము వేసినట్టుగా నడు చుచుండును. లకుముకిపక్షివలె నడుచుడుండును. ఘనులైన వైద్యులు యీప్రకారము నూహజేసి ఔషధమిచ్చిన పక్షమునకు ఆయుర్వృద్ధి యగును. మనుష్యుల తత్వము తెలియకుండ జేసిన వైద్యులు యమధర్మరాజు దగ్గరనుండెడు దూతలెటువంటి వారో అటువంటివారే. నరకములో నీమూర్ఖవైద్యులు పడి పోవుదురని విష్ణుమూర్తి బైరాగితో చెప్పినాడు.

7. శ్లేష్మధాతుపరీక్ష.

సీ. శ్లేష్మధాతువుయొక్క చేష్టలు జెప్పెద చిన్నవ్రేలికిక్రిందఁ జెలఁగుచుండు
గహనభూములనుండు గజగమనమ్మున నుండునంచగతిని నుండునంద
ముగను శైలతలాగ్రముపయిని బురివిప్పి యాడుచున్న శిఖిచయంబుబోలు
కొక్కొరకోయని కోళ్ళునగ్రక్కున గూయుచునున్నయా గురుతునదగు

గీ. వాతకఫపైత్యవర్గంబు వరుసగాను, హస్తమునునాభిచరణము లాననమును
దేహమలమూత్రనేత్రముల్ తెలియుమనుచు, విష్ణుబైరాగితోఁబల్కెవిశదముగను

తా. శ్లేష్మధాతువు నడచుప్రకారము కడ(వేలి (క్రిందను నడచును. అరణ్యభూములయందున్నటువంటి యేనుగువలె నడుచుచుండును. హంసవలె అందముగా నడచును. పర్వతాగ్రమందు పురివిప్పి యాడుచున్నటువంటి నెమళ్ళు నాట్యము చేయుచున్న ప్రకారము నడచుచుండును. వాతమును, పైత్యమును, శ్లేష్మమును, హస్తమును, నాభియు పాదములును, ముఖమందును, శరీరమును, విరేచనమును, అల్పాచమానమును, కనులయందును, ఈవాతపైత్యశ్లేష్మములును, ఈచెప్పిన యెనిమిదింటను నడుచుచుండును. మీరు నిదానము చేసికోవలసినదని విష్ణు బైరాగితో విశదపరచినాడు.

8. ధాతుపరీక్షా నిషేధసమయములు.

సీ. పాపాటుచేసియు స్నానంబుచేసిన గమలజాక్షులతోడఁ గలసియున్న
గల్లుదాగిన గంజాయి దిన్నను కోళ్ళుగుండెయలను గుడిచియున్న
ఉరగమాంసముదిన్న నుపవాసమున్నను మండూకమాంసంబుమరియుఁదిన్న
ఎండనుదిరిగిన వేడ్చినవలసిన భూతంబుసోకిన భువినిజనులు

గీ. ధాతువులువీరికెప్పుడు దబ్బరముగ, నాడుచున్నవి యిదియేమియనుచుమీరు
దేహమీరీతిదనియెప్డు తెలియుమనుచు, విష్ణుబైరాగితోఁబల్కె విశదముగను.

తా. భోజనముచేసిన, స్నానంబుచేసిన స్త్రీలతో సంగమముజేసి యలసిన, కల్లుదాగిన, గంజాయిదిన్న, కోడిగుండెలుదిన్న, పాములదిన్న, ఉపవాసమున్న, కప్పమాంసముదిన్న,

ఎండనుతిరిగి యలసిన, ఏడ్చిన, దయ్యమ్ముపట్టినవానికి ఈ చె
ప్పిన నడతలను నడచినవారికి ధాతువులు దబ్బరలుగా నాడుచు
న్నవి. ఈలాగుననున్నవని సంశయపడక వీరిశరీరము ప్రకృతి
యిట్టిదని యనుకోవలసిన దని విష్ణుమూర్తి బయిరాగితోఁ
బలికెను.

9. లంఖననిషేధము.

సీ. కాంతకుగర్భిణి కనుపించునప్పుడు నతిసారమునుబుట్టి యలయునాడు
నేత్రరోగములచే నేడ్చుచున్నప్పుడు ముదిమిగ్గ్రియుచాల మూల్గునపుడు
వీర్యంబునష్టమై విరిగిపోయినయప్డు గ్రహణిబుట్టినయప్డు గ్రక్కునపుడు
క్షయపాండువులచేత శ్రమపడునప్పుడు నుబ్బసంబున నెగయూపిరియగు
గీ. నిట్టివేళను ధాతువు లింపుగాగ, నుండవనియాత్మ నెరుగుచు నుండిమరియు
లంఖనమువీరినుంచుట లాఘవమ్ము, విష్ణు బైరాగితోఁ బల్కె విశదముగను.

తా. స్త్రీలు గర్భిణులై యున్నప్పుడును, అతిసారము
పుట్టినప్పుడును, అలసినప్పుడును, నేత్రరోగములచే నేడ్చుచు
న్నప్పుడును, ముసలివాడై మూల్గుచున్నప్పుడును, వీర్యము
విరిగి పడిపోయినప్పుడును, విరేచనములు పుట్టునప్పుడును, వాం
తులు వెళ్లుచున్నప్పుడును, క్షయలు పాండురోగములప్పుడును,
బాధకాలమప్పుడును, ఇటువంటివేళల ధాతువులు యుక్తంబుగా
నుండవని మనమున నెఱిగియుండి యీరోగులను లంఖనము
లుంచకూడదు. ఉంచినపక్షమున రోగులకు వైద్యులకు ఆయా
సమని వి[illegible] బైరాగితో విశదముగా బలికినాడు.

10. ఔషధగర్హణము.

సీ. నేత్రముల్ నీరున నెడలకయున్నను నేత్రముల్ నీరును నెడలుచున్న
గళమున శ్లేష్మము గట్టిగానున్నను నాసిక సన్నమైననుననగిన
కన్నులకెవ్వరు కనుపడకున్నను కనుకొలుకులనల్పు గానబడిన
నుమ్మివేయగబోవ నుదరముపైబడ్డ కాళ్ళుతీపులుచాల గల్గియున్న
గీ. వినగబడకుండ మందమై వీనులున్న | వైద్యులైనట్టివారలు వయినముగను
నిట్టిగుణములకౌషధ మిడగవలదు | విష్ణుబైరాగితోఁబల్కె విశదముగను.

తా. కనులలో నీళ్ళులేకపోయినను, నీళ్ళు మిక్కిలి వెళ్ళుచున్నను, కంఠమందు శ్లేష్మము కదలకయున్నను, కళ్ళు కొలుకులు నలుపుగా కన్పించినను, ఉమ్మివేయగా యిన రొమ్ము మీదపడినను, కాళ్ళు చాలా తీపులుగానున్నను, చెవులు వినరాకయున్నను, ఇటువంటి గుణములు కనుపించినపక్షముకు ఔషధమియ్యవలదని విష్ణుమూర్తి బైరాగితో విశదముగా బలికినాఁడు.

11. పదమూడుసన్నిపాతములు, ప్రవేశించువేళలు.

సీ. ఆకలిలేమియు నాలింతతరుచు నరుచిజిహ్వాయరుచి యగుచునున్న
బరువుగామాటలు బలుకుచునున్నను కన్నులమంటలు కలిగియున్న
బరువగుమేనును బాధయుతలనొప్పి చలికిసోర్వక తలగుచున్న
కన్నులుమూసియు కలవరింపుచునున్న దేహతాపముచేత దెరలుచున్న
గీ. గుణములన్నియు జూచియు గుర్తెరింగి | నిజముజరధాతువనియిదినిశ్చయముగ
నవనినెన్నికజేసిన యశముననుచు | విష్ణుబైరాగితోఁబల్కె విశదముగను.

12. సన్నిపాతప్రవర్తకములు.

సీ. సన్నిపాతమువచ్చు సమయముల్ జెప్పెద బూరెయరిసెగారె బుచ్చుకొన్న
చన్నీళ్ళస్నానము చక్కగాజేయుచు చెలులసంగమమును జేయుచున్న
భాండదూరమువాడు పచ్చిపిండియుదిన్న బిడ్డగల్గినయప్డు భీతిపడిన
అతిదుఃఖములచేత నలసటనిద్రింప పరుగెత్తి పెద్దగా బల్కుచున్న

గీ. అట్టితరిజూచి సంధుల ననుసరించి|వీనిలో నారు సాధ్యముల్ విశదముగను
నలవికాకుండ నెవరికి నారనొకటి | విష్ణుబైరాగితో జెప్పె వివరముగను.

తా. బూరెలు అరిసెలు గారెలు ఇవిపుచ్చుకొన్నప్పుడు చన్నీళ్ళస్నానముచేసినప్పుడు స్త్రీలతో సురతముచేసినప్పుడును ముట్టయినరోజున పచ్చిపిండితిన్నప్పుడును బిడ్డగలిగినప్పుడును, భయపడినప్పుడును మిక్కిలి యేడ్చినప్పుడును అలసటపడి నిద్ర పోయినప్పుడును పరుగెత్తినప్పుడును పెద్దమాటలు ఆడినప్పుడును అట్టి సమయములుజూచి సంధులు అనుసరించును. వీనిలో ఆరుసన్నిపాతంబులు సాధ్యములు. ఏడుసన్నిపాతంబు లెవరికి సాధ్యముకావు.

13. సాధ్యసంధులు.

సీ. చెలగుచుంబాడుచు చిరునవ్వునవ్వుచు చిత్రవిభ్రమసంధి శీఘ్రముగప్రి
శయములుబల్కు ప్రలాపసన్నియు మరిసంధికసన్నియు సరసముగను
తంద్రిగుణముగల తాంద్రికసన్నియు జిహ్వాకసన్నియు చింతజేయ
ఘన గుణములుగల క_కసన్నియు ఆరునుసాధ్యము లవనిలోన

గీ. నిర్ణయముచేసి శాపధ వర్ణమపుడు | హరిహరాదులకృపచేత నవనియందు
బ్రతుకుచుండెడినివియారు ప్రబలముగను|విష్ణుబైరాగితో బల్కె విశదముగను.

తా. చిత్తవిభ్రమసన్నిపాతము చిత్రముగా సంగీతము పాడుచు నవ్వుచుండును. ప్రలాపసన్నిపాతము ప్రళయములు బల్కును. సంధికసన్నిపాతము సరసత్వముగలది. తాంద్రికసన్నిపాతము తందరిగుణములు కలది. జిహ్వాకసన్నిపాతము చింతజేయును. కర్ణికసన్నిపాతము ఘనాధికమైనటువంటి గుణములుకలది. ఈఆరు సన్నిపాతములు సాధ్యమని ఔషధము ఇచ్చినపక్షముకు ఈశ్వరుడును, విష్ణువును వీరియనుగ్రహము చేతను బరితుకుచుండును, అని విష్ణుమూర్తి బైరాగితో విశదముగా చెప్పినాడు.

14. సాధ్యసంధిదోషములు.

సీ. చిత్తవిభ్రిమసన్ని చిన్నెలు వినరయ్య సంగీతములుపాడు చక్కగాను
దిక్కులుచూచుచు దిగులుపడుచుండు కన్నులుమూసియు గదలకుండు
పరిక్కనొప్పులటంచు పలుమారుచెలుపుచువడిగనేడ్చుచునుండువణకుచుండు
నిటుటుచూచుచు నీల్గిలబడియుండు తత్తరపడుచుండు దగ్గుచుండు
గీ. కడుపునొప్పియునొకవేళ గానుపించు, నేకవింశతిదినముల కెంచిచూడ
హరియనుగ్రహచేత తేలించునవనియందు, విష్ణుబైరాగితో జెప్పెవిశదముగను

తా. చిత్తవిభ్రిమ సన్నిపాతాన కుండేగుణములు సంగీతములు పాడును, దిక్కులుచూచును, దిగులు పడుచుండును కన్నులు మూయుచుండును, కదలకుండనుండును, పరిక్కలు నొప్పియని పలుమారు చెప్పుచు ఏడ్చుచు, వణకుచుండును, ఇటునటుచూచుచు చతికిలబడుచు తత్తరపడుచు దగ్గుచుండును కడుపునొప్పిచేత బాధపడుచు ఇరువదియొక్క దినముల

నాటికి గూఢిగాను శ్రీమహావిష్ణు దయచేత బ్రతుకునని బై రాగితో విష్ణుమూర్తి విశదముగా బలికినాడు.

15. ప్రలాపసంధి.

సీ. రహిప్రలాపకసన్ని పాత్రిఖ్యాతి వినరయ్య పిచ్చిమాటలుచాల బ్రేలుచుండు
ఒకవేళవాతంబు ఒకవేళపైత్యము శ్లేష్మంబుచల్లగా జేయుచుండు
కాయంబుమిక్కిలి కంపముబొందుచు తలనొప్పిగలిగియు దగ్గుచుండు
తాపజ్వరముతోను తహతహపడుచుండు నపుడోదాహము నడుగుచుండు
పలుమారులేచుచు పరుగెత్తబోవుచు తరుచుమాటలుజెప్ప తప్పకుండ
గీ. మలమూత్రములు జరుగును మందముగను, బదియునాలుగుదినములబలమునణగి
హరియనుగ్రహచేత దేలించు నవ్వయందు, విష్ణు బైరాగితో జెప్పె విశదముగను.

తా. ప్రలాపసన్నిపాత ప్రభావము పేలవపుమాటలు చాలప్రేలుచుండును. ఒకసమయమందు వాతమును ఒకసమయమందు పైత్యమును, ఒకసమయమందు శ్లేష్మమును చల్లగాజేయుచుండును. శరీరము మిక్కిలి కంపము నొందియుండును తలనొప్పికలిగియుండును. దగ్గుచుండును, తాపజ్వరమున అలసటపడుచుండును అప్పుడే దాహము పుచ్చుకొనుచుండును ఉండి యుండి లేచుచుండును పరుగెత్తబోవుచుండును. మిక్కిలి మాటలు చెప్పుచుండును. మలమును మూత్రమును మందముగా జరుగుచుండును పదునాలుగు రోజులనాటికి యీరోగానికి బలము అణగును. మహావిష్ణుదయచేత జీవించును. అని బైరాగితో విష్ణుమూర్తి విశదముగా జెప్పినాడు.

16 సంధిక.

సీ. సంధికసన్నియు చక్కగా వినరయ్య త్వరగత్వరగ లేచి దాహమడుగు
దగ్గులుగలుగుచు దబ్బరలాడుచు నాడందఱినిజూచి నవ్వుచుండు
పుక్కిళ్ళకొలదిగా పూరించు శ్లేష్మము అగ్నితాకినటు నడలుచుండు
కడుపుబ్బయునుచాలకడ్పునొప్పియుంగల్గియెగరోజుబుట్టియుం నేడ్చుచుండు
గీ. భ్రాంతిమూర్ఛయుబడలిక బాధపడును, సప్తదినములనాటికి సన్నిపాత
మచ్యుతునిదయజీవించు నవనియందు, విష్ణుబైరాగితోబల్కె విశదముగను.

తా. సంధికసన్నిపాతమునకుండు గుణాలుదవ్వుదవ్వున లేచి దాహము అడుగును దగ్గులు కలుగును దబ్బరలాడును అందరిని చూచినవ్వును. అబద్ధములాడును. నోటినిండ శ్లేష్మము వచ్చుచుండును. వేడిగానున్నదని యేడ్చుచుండును. కడుపుబ్బును. నొప్పియు నెగరోయును. కలిగియుండును. ఏడ్చుచుండును. అప్పేక్షకలిగియుండును. మూర్ఛకలిగియుండును. బడలిక కలిగియుండును. బాధపడుచుండును. ఏడురోజుల నాటికి, కూడ జీవించునని విష్ణుమూర్తి బైరాగితో విశదముగా బల్కినాడు.

17. తాంద్రికము.

సీ. తాంద్రికసన్నియు తప్పక వినరయ్య తంద్రిపుగుణములు దగిలియుండు
పలుమారుబిలుచుచు బలుమాటలనుబల్కు నాలుక పెదవుల నమలుచుండు
బిరుసుననిండియు బిడకలాగుండును దేహవిదాహమై దెరలుచుండు
విరివిగాకన్నులు వికసించియుండును నిర్విణ్ణుడైకంట నీరుగారు
గీ. తీటలనుబుట్టి దేహము త్రిప్పుచుండు పంచవింశతికీసన్ని పరిహరించు
హరియుకృపచేతజీవించునవనియందు, విష్ణుబయిరాగితోబల్కెవిశదముగను

తా. తాందిృకసన్నిపాతమునకు ఉండుగుణములు తంద్రిగుణాలు కలిగియుండును మరియుమరియు పిలుచుచుండును కొంటెమాటలు ఆడుచుండును నాలుకచేపెదవులు నమలుచుండును నాలుకబిరుసుపడి పిడకలాగునఎండి చెమ్మలేక యుండును శరీరము వేదనచేత విదాహముగా నుండును నేత్రములు పెద్దవై మూతలుపడకుండ యుండును పడిచూచుచు మాటలు లేకుండనుండును కనులవెంట నీరుగారుచుండును శరీరముదురదలుపుట్టి త్రిప్పుచుండును. ఇరువది అయిదవనాటికి యీసన్నిపాతము మానును. అని విష్ణుమూర్తి బైరాగితో విశదముగా బల్కినాడు.

18. జిహ్వాగము.

సీ. జిహ్వాగసన్నియు జిహ్వాయెంతుచునుండు మాటలురాకను మణగియుండు
నాలుకపగిలియు నల్లగానుండును ముల్లుగలిగిజిహ్వ మూసియుండు
నెగయూర్ధ్వమై చాలదిగులుపడుచునుండు తాపజ్వరముతోడతారుచుండు
దాహంబునధికమై తహతహపడుచుండు జ్వరముతీవ్రముగాను జరుగుచుండు
గీ. నొకిలింతలునెక్కుళ్ళునొగినివచ్చు పదియునారుదినముల నపహరించు
హరియనుగృపచేత జీవించునవనియందు విష్ణుబైరాగితోబల్కె విశదముగను.

తా. జిహ్వాగ సన్నిపాతమునకుండు గుణాలు-జిహ్వ యిగురుచుండును. మాటరాకుండ నూరకేయుండును. నాలుక పగిలి నల్లబడి ముల్లుగలిగి జిహ్వ మూసికొనియుండును. ఎగయూపిరిచేతను అలసటపడుచుండును. తాపజ్వరముచేత తారులాడుచుండును. దాహము అధికముగా దాగ్రుచుండును. జ్వర

ము తీవ్రముగానుండును. ఓకిలింతలును, ఎక్కిళ్లును వచ్చుచుం
డును. పదునారు రోజులనాటికి యీసన్నిపాతము పరిహరించు
నని విష్ణుమూర్తి బైరాగితో విశదముగా బలికినాడు.

19. కర్ణికము.

సీ. కర్ణికసన్నియు ఘనులాలకించరయ్య ప్రిమరంపుగుణములు ప్రబలుచుండు
హిక్కడొక్కయుఁ దోప నెడలకయుండును కళ్లునొప్పులచేత కలకపడును
రెండు వీసలకింద రెండుచిల్లులువేసి తీపుచేతనుతల తిప్పుచుండు
నిద్రబట్టక తాను నిలుకడదప్పియు శోభకాసలుశ్వాస సోలుచుండు
గీ. వాతపైత్యంబులెప్పుడు నవలుకుండు, మూడుమాసంబులకుదాక మూల్గుచుండు
హరియనుగ్రహ చేత జీవించుననియందు, విష్ణుబైరాగితో బల్కె విశదముగను.

తా. కర్ణిక సన్నిపాతములకుండు గుణాలు ప్రబలమై
నటువంటిగుణాలుకల్పించును. ఇక కడుపులో ఆర్పుటయును
కళ్ళుకలిగి నొప్పిగానుండును. రెండు చెవులదగ్గని రెండు బిళ్ళలు
వేసి బాధచేతను శిరస్సు త్రిప్పుకొనుచుండును. నిద్రబట్టక
నిజబుద్ధితప్పియుండును శోభలును కాసలును, శ్వాసలును,
వాటిచేతను సుక్కిచుండును. వాతమును పైత్యమును ఈ
రెండును వదలకుండును. మూడునెలలు దనుక కర్ణికసన్ని
పాతము వదలకుండనుండును. అనివిష్ణుమూర్తి బైరాగితో విశ
దముగాఁ బలికినాడు.

20 అసాధ్యసంధులు.

సీ. చిత్తంబు చెదరంగ శిరంబు గుర్రంగించి శీతాంగమును చేసు శీఘ్రముగను
అంతకసన్నియు హరమని తెలియుండిరుద్ధాహసన్నియుసత్తయగును
భగ్ననేత్రపుసన్ని భంగంబుగాపించు ప్రేష్టివేంచేయు రక్షణవిడిచి
కంఠకుబ్జకసన్ని గళమునుబిగబట్టి కదలకుండగ ప్రాణి కదపఁజేస్తు

గీ. ఆపదలఁజెంది యాభిన్యమంతమగును| హరిహరాదులకివియును నారునొకటి
సాధ్యములుగావుజంఘలనుసాధ్యమవును|విష్ణుబైరాగితోఁజెప్పెవిశదముగను.

తా. మనస్సు చెదరిపోవులాగున దేహము శీతలమై శీతాంగ సన్నిపాతము వెడలిపోవును. అంతికసన్నిపాతము హతమని తెలియ వలసినది రుద్గాహసన్నిపాతము రుతియు గును భగ్ననేత్రి సన్నిపాతము భంగముచేసిపోవును. రక్తేష్టి సన్నిపాతము వెళ్ళునదినిజము కంఠకుబ్జగ సన్నిపాతము గొంతుక గట్టిగాబట్టుకొని ప్రాణము దీసివేయును. అభిన్యాసన్నిపాతము మహా ఆపత్తును జెంది హతమై పోవును విష్ణుకును ఈశ్వరునకును ఈయేడు సన్నిపాతములుసాధ్యముకావి అని విష్ణుమూర్తి బైరాగితో విశదము బలికినాడు.

21 శీతాంగము.

సీ. సీతాంగసన్నియు శీఘ్రింబ వినుఁడయ్య యతిపైత్యదేహమైయలరుచుండు
వాంతిగల్గుచునుండు వడిగ మూర్ఛిల్లియు వదలకుండగచాల వదలకుండు
వేసిన కాల్చేయ్యి వేసినట్లేయుండు నెక్కిళ్ళువచ్చును నెడపకుండ
కుతికలో శ్లేష్మము కుటిలమైయుండును దాహము నెగరోజు దగ్గుచుండు
గీ. వీనులకు మాటలేమియును వినఁగరావు| హరిహరాదుల కీసన్ని యలవికాదు
పక్షమగునాటికీరోగి ప్రాణివిడుచు| విష్ణుబైరాగితోఁజెప్పె విశదముగను.

తా. శీతాంగసన్నిపాతములకుండు గుణములు శరీరము శీతలమయి యుండును. వాంతివెళ్లుచుండును. మూర్ఛగలిగి యుండును. వణకుచుండును. కాళ్లుచేతులును ఏలాగువేసినవి ఆలాగేయుండును. ఎక్కిళ్లు వేగముగా వచ్చుచుండును. గొంతుకలో శ్లేష్మము కదలకుండ నుండును. దాహము గలిగియుండు

ను. ఎగరోజును దగ్గు గలిగియుండును. చెవులకు మాటలు విన రాకుండును. హరిహరాదులకు ఈసన్నిపాతము అలవికాదు. పదునేను రోజులనాటికి యీరోగి ప్రాణము చాలించును అని విష్ణుమూర్తి బయిరాగితో విశదముగాఁ బలికినాడు.

22 అంతకము.

సీ. అంతకసన్నియు నాశ్చర్యమువినుండి కాయంబునెప్పటికాంతినుండు
సందుసందులనొప్పి చాలగనుండును కాళ్ళతీపులువెట్టు ఘనముగాను
ఒడలుచీదరదోఁచు నోపికయుండదు తరుచుచాంచల్యము దగులుచుండు
తంద్రిగలుగుచుండు తాపంబువచ్చియు మలము బంధించియు మందముగను
గీ. కనులుపుసిగట్టి నీరొగిగారుచుండు, హరిహరాదులకీసంధి యలవికాదు
పదిదినమ్ముల కీసంధి ప్రాణివిడుచు, విష్ణుబయిరాగితోఁజెప్పె విశదముగను.

తా. అంతక సన్నిపాతమునకుండు గుణములు—ఎప్పటి వలెనే కాంతిగలిగియుండును. కీళ్ళనందున చాల నొచ్చుచుండును. కాళ్ళు మిక్కిలిగా తీపెత్తుచుండును. ఒడలు చీదరయై ఓపికలేక మనస్సు చంచలమగుచుండును. తంద్రి గలిగియుండును. తాపము గలిగియుండును. మలబద్ధముచేసి మందముగానుండును. నేత్రములు పుసిగట్టి నీరుగారుచుండును. హరిహరాదుల కీసన్నిపాతము అసాధ్యము. పదిరోజులనాటికి యీరోగి ప్రాణము చాలించును. అని విష్ణు బయిరాగితోఁ బలికెను.

23 రుగ్దాహకము.

సీ. రుగ్దాహసన్నియు గూఢిగాఁ నరయ్య దాహంబుబుట్టియు దగ్గుమండు
మతిభ్రమమోహించు మరిమరిరొమ్ములు కత్తుకెండెననుచు కఫములుమండు

నెక్కిళ్ళచేతను బొక్కుచునుండును ప్రేలాపమాటలు ప్రేలుచుండు
మలముమూత్రము రెండుమలినముగజరుగు నొసటరొమ్మున చెమ్మ మసలుచుండు
గీ. జాముకొకరీతిగానుండు జాడ్యములను, హరిహరాదులకీసంధి యలవికాదు
వింశతిదినంబులపరోగి విడుచుప్రాణి, విష్ణుబైరాగితోఁజెప్పె విశదముగను.

తా. రుద్గాహ సన్నిపాతమునకుండు గుణములు దగ్గును దాహమును గలిగియుండును. మతిభ్రమచేతను మోహించి మరిమరి యేడ్చుచు కంఠము ఇగురుచున్నదని దుఃఖపడుచుండును. ఎక్కిళ్ళు విస్తారముచేతను బాధపడుచుండును. ప్రేలాపములు ప్రేలుచుండును. మలము మూత్రము మందముగా జరుగుచుండును నొసటను రొమ్మునను చెమట యోడుచుండును. జామునకు ఒక్కొక్క రీతిగా సంకటముండును. హరిహరాదులకీసన్నిపాతము అసాధ్యమని యిరవయిరోజులనాటికి యీరోగి ప్రాణములు చాలించునని విష్ణుమూర్తి బైరాగితో విశదముగా పలికినాడు.

24. భగ్ననేత్రకము.

సీ. భగ్ననేత్రపుసంధి బాగుగాఁ నరయ్య కళ్లువాచియు చూపు గానకుండు
నేత్రముల్ నీరును నెర(గ)మ్ముచుండును పెక్కుమాటలుచాల ప్రేలుచుండు
కంపరమొందుచు కలవరింపుచునుండు కన్నులుమూసి కూడ కలతపడును
అక్రమవాక్యములాడుచునుండును మూత్రము విడుచుచు మూల్గుచుండు
గీ. అంతకంతకుజాడ్యము నధికమగును, హరిహరాదులకీసన్ని యలవికాదు
ఏడుదినములకీరోగి యెడలుప్రాణి, విష్ణుబైరాగితో బల్కె విశదముగను.

తా. భగ్ననేత్రపు సన్నిపాతమునకుండు గుణములు, నేత్రములు వాచిచూపు కనుపించకుండ నుండును. కనుల నీరు

కొరుచుండును. శరీరము కంపరమును కలవరింతలును కలిగి యుండును. నేత్రములుమూసి కలతపడును. అక్రమపుమాటలు ఆడుచుండును. అల్పాచమానముచేయుచు మూలుగుచుండును. రోజునకురోజు సంకటము అధికముగా అవును హరిహరాదులకు ఈసన్నిపాతము అసాధ్యమని యేడురోజులకు యీరోగి ప్రాణము చాలించునని విష్ణుమూర్తి బైరాగితో విశదముగా బలికియున్నాడు.

25 రక్తక్లేష్టకము.

సీ. రక్తక్లేష్టపుసన్ని రాణించువినుఁడయ్య మూర్ఛచేవడిగను మూల్గుచుండు
తరుచుగారక్తము తలవాకిటగపడు నాసికవెంటను నడచుచుండు
భ్రమమాటలునుకొన్ని బ్రిబలతబల్కును ఎక్కిళ్లువాంతియు నెడలుచుండు
తీవ్రపుజ్వరమును తిప్పనుతిక్కయు వెసనునోరిగురును విస్తరించు
గీ. నిన్నిగుణములుచీనిని వినుఁడుకుండు, హరిహరాదులకీసన్ని యలవికాదు
పదిదినమ్ములకీరోగి ప్రాణివిడుచు, విష్ణుబైరాగితోఁబల్కె విశదముగను.

తా. రక్తక్లేష్టి సన్నిపాతమునకుండు గుణములు మూర్ఛపోవుచుండును. మూలుగుచుండును. విస్తారముగా నోటివెంబడి ముక్కువెంటను రక్తము వెళ్లుచుండును. అబద్ధములాడుచుండును. ఎక్కిళ్లును వాంతులును వెళ్లుచుండును. త్వరితమయిన ఉష్ణమును తిప్పను, తిక్కనునోరిగురును విస్తారముగానుండును. హరిహరాదుల కీసన్నిపాతము అలవికాదనియు, పదిరోజుల నాటికి యీరోగి ప్రాణము వదలునని విష్ణు బైరాగితోఁబలికె.

26 కంఠకుబ్జము.

సీ. కంఠకుబ్జముసన్ని గతివిూరువినరయ్య మెడయుదయఁబడు మెదలకుండ
కడుపులోగుండ్రించు కంపరమొందుచు వడిగవడిగవాంతి వచ్చుచుండు
వేగముగాచాల వెడలునెక్కిళ్ళును తలనొప్పిచేతను తరుచునేడ్చు
కనులనీళ్ళునుగారు కాయంబుతీపునై మూర్ఛచేమెదలక మునిగియుండు
గీ. దాహమడుగుచునుండును దగ్గుచుండు, హరిహరాదులకీసన్ని యలవికాదు
పరగపదుమూడురోజుల ప్రాణివిడుచు| విష్ణుబైరాగితోదెల్పె విశదముగను

తా. కంఠకుబ్జకసన్నిపాతమున కుండుగుణములు. మెడకుదయబడి మెదలకుండ నుండును. గర్భములో గుండ్రడింపుచేతను శరీరము గగుర్పొడుచుచుండును. తరుచుగా వాంతిపెళ్ళుచుండును. ఎగరోజును మిక్కిలి ఎక్కిళ్లు వచ్చును. శిరస్సునొప్పిచేతను రోదనము చేయుచుండును. నేత్రములవెంట నీళ్లు కారుచుండును. శరీరము తీపుతీయుచుండును. మూర్ఛపడి మెదలకుండ నుండును. విస్తారము దాహము పుచ్చుకొనుచుండును. దగ్గుగలిగియుండును. ఈసన్నిపాతము హరిహరాదులకు అలవికాదని పదుమూడురోజులనాటికి ప్రాణము తీసివేయునని విష్ణు బైరాగితో విశదముగా బల్కినాఁడు.

27. అభిన్నకము.

సీ. అభిన్నసన్నిదా నాగతివినరయ్య తాపంబుతంద్రియుఁ దగిలియుండు
నిస్సత్వదేహమై నిద్రపోవుచునుండు మందంబుబుట్టియు మణిగియుండు
అతికష్టపడుచుండు నతిరోజుమండును దృష్టాతిశయమునఁ దేలుచుండు
దోషజ్వరముతోడ దోరుచునుండును దేహంబునొప్పిచేఁ దెరలుచుండు
గీ. శ్వాసగలుగుచునుండు నిశ్వాసములును, హరిహరాదులకీసన్ని యలవికాదు
పక్షమగునాటి రోగి ప్రాణివిడుచు, విష్ణుబైరాగితోబల్కె విశదముగను.

తా. అభిన్నక సన్నిపాతమునకుండు లక్షణములు తంద్ర కలిగియుండును. దేహము నిస్సత్తువై నిద్రయధికముగా నుండును. మందముగామాటలాడుచుండును. మిక్కిలి మొగ్గోజుచేతను కష్టపడుచుండును. ఆకలి అతిశయముచేతను తూలుచుండును. దోషజ్వరముచేత దొరలుచుండును. శరీరము నొప్పిచేయుచుండును. శ్వాసలును, నిశ్వాసలును, వచ్చుచుండును. హరిహరాదులకీ సన్నిపాతము అలవికాదని పదునేనురోజులనాటికి యారోగి ప్రాణము చాలించునని విష్ణుమూర్తి బయిరాగితో విశదముగాఁ బలికినాఁడు.

వ. ఈ యేడు సన్నిపాతములు అసాధ్యములని వైద్యులెఱుంగునది.

28. వాతజ్వరనిదానము.

సీ. వాతజ్వరంబును వరుసగావినరయ్య నల్లగాముఖమును నలుపుచుండు
తిమ్మిరిగల్గియుం తీటతాకుచునుండు దాహ మధికముగ త్రాగుచుండు
సన్నపుచెమటలు సర్వాంగమునయందు పెదవులునెండియు పేలుచుండు
మలమునుబంధించియును మందమైయుండును చక్కగా జ్వరమునుజరగుచుండు
గీ. మలము నల్లగఁబడుచుండుమందముగను, విడుచుమూత్రము తెల్లగావిస్తరించు
మాటలునుపమములైయుండుమంచిగాను, విష్ణుబయిరాగితోఁబల్కెవిశదముగను.

తా. తాపజ్వరమునకుండు గుణములు - ముఖమునల్లబాఱియుండును. తిమ్మిరిబారియుండును. తీటగలిగియుండును. దాహము విస్తారముగా పుచ్చుకొనుచుండును. సన్నపుచెమట దేహమంత కలిగియుండును. పెదవులు ఆరి పగిలియుండును. విరేచనము బంధించి మందగతిగా నుండును. జ్వరముగలిగియుం

డును. విరేచనము నల్లగా వెళ్ళుచుండును. అల్పాచమూనము తెల్లగాపడుచుండును. మాటలు మంచిగానే మాట్లాడును. అని విష్ణుమూర్తి బయిరాగితో విశదముగా బలికినాడు.

29. పిత్తజ్వరలక్షణము.

సీ. పిత్తజ్వరగుణము ప్రియముగా వినరయ్య అతిసారమును నిద్రయలసటయును
పచ్చనైయెఱ్ఱనై పడు మూత్రముమలము వదరుమాటలు వదరుచుండు
దాహమధికముగ దాగుచునుండును ముందువాంతియు వెన్కమూర్ఛవచ్చు
మనుజులజూచియు మదపుమాటలుబల్కు నోరుచేదైయుండునోరువాడు
గీ. పసపుచాయను నేత్రముల్ పరగుచుండు పెద్దమాటలుతరుచుగా పేలుచుండు
హస్తమును నాభితీవ్రమైయాడుచుండు విష్ణుబైరాగితో బల్కె విశదముగను.

తా. పిత్తజ్వరమునకుండు గుణములు - అతిసారమును, నిద్రను, అలసటను కలిగియుండును. మూత్రమును, మలమును, నెఱ్ఱగానైన, పచ్చగానైనపడును. చెడుగుమాటలు ఆడుచుండును. దాహము మిక్కిలి పుచ్చుకొనును ముందుగా వాంతి, వెనుక మూర్ఛయునువచ్చును. ప్రజలనుజూచి మదించినమాటలు ఆడును. నోరుచేదును ఎండియుండును. నేత్రములు పసుపుచాయగానుండును. పెద్దమాటలు ఆడుచుండును. చేతులును, నాభియును త్వరితముగా ఆడుచుండును అని విష్ణుమూర్తి బైరాగితో విశదముగా బలికినాడు.

30. కఫజ్వరలక్షణము.

సీ. కఫజ్వరంబును మీరు కరుణతో వినరయ్య ఆస్యంబుతెల్లగా నమరియుండు
దేహంబుబలియును తెలియకయుండును కాసయుశ్వాసయుఁ గలిగియుండు
అరుచిగుణమ్ములు నావళింతలుబుట్టు తిక్కయుతీటయు తిరుగకుండు
కంఠంబులోనొప్పి కలవరింపులుగల్గి పుసికట్టికళ్ళను పొనుకుచుండు

గీ. తె లుపుబారనమలమూత్రములతెరంగు, నాల్క పైనీళ్ళనెప్పుడుఁబడచుచుండు
హీనస్వరమును నైయుండుహిక్కయుండు విష్ణుబైరాగితో జెప్పె విశదముగను.

తా. కఫజ్వరమనఁగా శ్లేష్మజ్వరము దీనిగుణములు - ముఖము తెల్లనుండును. శరీరముయొక్క చలినివిడువఁగక యుండును. కాసలును శ్వాసలును కలిగియుండును. అరుచిగుణమును ఆవలింతలును కలిగియుండును. తిక్కయు తీటయు వదలకుండనుండును. గొంతులో నొప్పియు కలవరింతలును కలుగును. నేత్రములు ఘుసిక ట్టి ఘుణకింతలుగలిగి యుండును. తెల్లనిమలమును మూత్రమును పడుచుండును. నాలుకమీద నీరు కారుచుడుండును. స్వరహీనమయి యుండును. హిక్కగానుండును. అనివిష్ణుమూర్తి బయిరాగితో విశదముగా బలికినాడు.

31. భూతజ్వరనిదానము.

సీ. భూతజ్వరంబును బధులారనిదయ్య వెఱ్ఱిమాటలు పల్కు వెతలనొందు
అన్నంబుపైచాల యాపేక్ష పడుచుండు వీనపై కనుల్ విరిసియుండు
పాడుచునాడును పడినిద్రబోవును పరిపరివిధముల బలుకుచుండు
విరివైనజ్వరముచే వినుకపుణుకుచు అపసవ్యములుకొన్ని యాడుచుండు
గీ. కేకవేయుచునుండును కెవ్వుమనుచు, పరువులెత్తగబోవును పట్టుకొన్న
పళ్ళుగొరుకుచునుండును పంతముగను, విష్ణుబైరాగితో బల్కె విశదముగను.

తా. భూతజ్వరమునకుండు లక్షణములు వెఱ్ఱిమాటలాడును వెతలబడును భోజనముమీద కోరికగానుండును నేత్రములు పెద్దవిగా విరిసియుండును పాటలుపాడుచు ఆడుచు నిద్రపోవుచుండును అనేకములుపలుకులు పలుకుచుండును విస్తారమయినజ్వరముచేతను పుణకింతలు ఆడుచు అపసవ్యపుమాట

లు ఆడుచు కెవ్వుకెవ్వున కేకవేయుచుండును పట్టుకొన్నగాని పరుగెత్తబోవును దంతాలుకొరకును అని విష్ణుమూర్తి బైరాగితో విశదముగాఁ బల్కినాడు.

32. అజీర్ణ జ్వరనిదానము.

సీ. లలినజీర్ణజ్వర లక్షణమువినుడి డగ్గుత్తికనుపడి దగ్గుచుండు
ఎక్కిళ్లువాంతియు నెడలుచునుండును వడిగానుజ్వరమును వచ్చుచుండు
గడియగడెకుకడ్పు గట్టిగానొచ్చును దీపనలేకను దిగులుపడును
పలుమారువచ్చును పరిమళింపుచు తేన్పు కాళ్లుతీపులుచాల ఘనము జెందు
గీ. మలముకొద్దిగజరుగును మందముగను, గళ్లుగుళ్లుగనుచును డగర్భమందు
ఇన్నిగుణములుదీనికి నెడలకుండు, విష్ణుబైరాగితోబల్కె విశదముగను.

తా. అజీర్ణజ్వరమునకుండు లక్షణములు వెక్కివెక్కిపడుచు దగ్గుచుండును ఎక్కిళ్ళును వాంతులును వెళ్ళుచుండును కడుపులో గళ్లుగుళ్లుమనుచుండును ఇటువంటిగుణములు ఈ యజీర్ణమున కుండునని విష్ణుమూర్తి బైరాగితో విశదముగా బల్కినాడు.

33. అభిఘాతజ్వరనిదానము.

సీ. పురములలో వైద్యులు పూజ్యులువినరయ్య పెద్దరోదనగాగ పేర్లుచుండు
పనిచేయవలసిన వడివడినడచిన నభిఘాతజ్వరమును ననుసరించి
దానికిగుణములు దాహవిదాహముల్ చెమటదేహంబున జరుగుచుండు
అన్నతంబులెప్పుడు నాడుచునుండును కాయమెల్లనునొప్పి కలుగుచుండు
గీ. వనితమీదనుభ్రాంతియు వదలకుండు, శీతలాన్నముమీదను చింతజేయు
గుణముహీనమునైయుండుగురుతులేక, విష్ణుబైరాగితోబల్కెవిశదముగను.

తా. అభిఘాతజ్వరమునకుండు లక్షణములు మిక్కిలి యేడ్చినను పనిచేసియలసినను దురుసుగా నడిచినను అభిఘాత

జ్వరము అనుసరించును. దాహమును విదాహమును దేహమంతట చెమటగలుగును. కల్లలాడుచుండును, శరీరము నొచ్చుచుండును. స్త్రీలమీద కోరికయుండును. చల్ది అన్నముమీద వాంఛయుండును. గుర్తెరుగక బుద్ధిహీనముగలుగును. అని విష్ణుమూర్తి బయిరాగితోఁబలికెను.

34. ద్వంద్వజ్వరనిదానము

సీ. త్వరగాను వినుడయ్య ద్వంద్వజ్వరగుణంబు చలియును జ్వరమును సంభవించు
కాళ్ళుచేతులుఁబట్టి కట్టినట్టుండును కరపాదములకును గల్గుమంట
అతిసారమునజేసి యతినిద్రపోవును ముఖముఁకడుపును కాళ్ళు ముందువాచు
దేహంబుతెల్లనై దాహంబుపులకించు అపవంధ్యములుఁ చేయు నావలించు

గీ. తలనునొప్పియు తాపంబు తరుచునుండు, కడుపుకుట్టుచునుండును కష్టపడును
గోళ్ళురెప్పలరక్తముల్ గొట్టిపోవు, విష్ణుబైరాగితోఁ బల్కె విశదముగను

తా. ద్వంద్వజ్వరగుణములు చలియు నిద్రయు అధికముగా నుండును. కాళ్లను చేతులనుబట్టి కట్టివేసినట్టుగానుండును కాళ్ళుచేతులు మంటలుగానుండును. అతిసారమును నిద్రయును కల్గును. ముఖమును కడుపును కాళ్ళును వాచును. శరీరము తెల్లగా పాలియుండును. దేహము పులకరించుచుండును అపక్రపుచేష్టలు చేయుచుండును, ఆవలించును. తలనొప్పియు తాపమును విస్తారముగానుండును గర్భము కుట్టుచుండును. కష్టపడుచుండును. గోళ్ళును కనురెప్పలును రక్తములేక యుండును. అనివిష్ణుమూర్తి బైరాగితో విశదముగా బల్కినాడు.

35 అపథ్యదోషములు.

సీ. అరయనపథ్యంపు టపలక్షణవినుడి వేదనబడుచుండు వెతలబడును
రొమ్మునంటయటంచు రోదనసేయుచు దబ్బరలాడుచు దగనుపడును
మూర్ఛతందరియుగల్గి మూల్గుచునుండునుపరిశ్రయప్రపల్కులుపరిబలముగను
అక్రమమాటలు నాడుచునుండును కడుపునొప్పుచునుండు గట్టిగాను
గీ. ఇన్నిగుణములు దీనికెనెడపకుండు,దోషలక్షణము లపథ్య దోషమనుచు
నేరుపరచియు నౌషధమియ్యవలయు,విష్ణుబయిరాగితో బల్కెవిశదముగను

తా. అపథ్యదోషలక్షణములు వేదనపడును వెతలపడును. రొమ్ములోమంటచే నేడ్చును. అబద్ధములు ఆడును. దగగలిగియుండును. మూర్ఛగలుగును. పరిలాపపుమాటలు విస్తారముగా జెప్పును. కడుపునొచ్చును. ఇటువంటి గుణములు అన్ని వీనికుండును. ఇది అపథ్యదోషలక్షణమని నిర్ణయముచేసి ఔషధమిచ్చునది అనివిష్ణుమూర్తి బైరాగితో విశదముగా బలికినాడు.

ఇది బయిరాగిచేసిన ధన్వంతరివిజయమున
ద్వితీయాశ్వాసము.



తృతీయాశ్వాసము.

---

36. నవరత్నములకు అధిపతులు.

సీ. నవరత్నములకుఁ బ్రభువులను వినరయ్య పద్మరాగముప్రీతి భానునకును
సొంపయినముత్యముల్ సోమునకుప్రియమ్ము పగడముల్ ప్రియమగు భౌమునకును
ఘనమైనబుధునకు గరుడపచ్చలుప్రీతి పుష్యరాగము గురువునకుఁ బ్రీతి
భాసురవజ్రముల్ భార్గవునకుఁబ్రీతి నిజము శనికిఁబ్రీతి నీలములును
గీ. రమణవైడూర్యములుప్రీతి రాహువునకు, కేవలముప్రీతి గోమేధి కేతువునకు
రత్నములుతొమ్మిదింటికిఁ బ్రభువులనుచు, విష్ణుబైరాగితో బల్కె విశదముగను

తా. నవరత్నములకు అధిపతులు పద్మరాగములకు సూర్యుడు ముత్యములకు చంద్రుడు పగడములకు అంగారకుడు గరుడపచ్చలకు బుధుడు పుష్యరాగములకు బృహస్పతి వజ్రములకు శుక్రుడు నీలములకు శనైశ్చరుడు వైడూర్యములకు రాహువు గోమేధికములకు కేతువు. ఈనవరత్నాలకుఅధిదేవతలు.

37. నవరత్నాలకు శుద్ధి.

సీ. పూజితంబైన పుష్యరాగమునకు నులవనీళ్ళను శుద్ధి యుత్తమంబు
అనువైనపగడంబు లావుపాలనుశుద్ధి నీలిరసమ్మున నీలమునకు
తక్కోలరసముతో తగమౌక్తికముశుద్ధి వరికడుగునశుద్ధి వజ్రమునకు
మాదీఫలరసాన మంచిగోమేధిక శుద్ధిగావించిన సుఖమునిచ్చు
గీ. ఘనతవైడూర్యములశుద్ధి కరకతాడి, పచ్చలకుచల్లతో శుద్ధి పాటియవును
నిజము మాణిక్యములశుద్ధి నిమ్మపండ్ల, విష్ణుబైరాగితో బల్కె విశదముగను.

తా. పుష్యరాగము ఉలవనీళ్ళనుడికించిన శుద్ధియవును. పగడాలు ఆవుపాలతో నుడికించిన శుద్ధియగును. నీలాలు నీలియాకులరసాన నుడికించిన శుద్ధియవును. ముత్యాలు తక్కోల

రసమున నుడికించిన శుద్ధియగును వజ్రాలు వరికడుగుతో నుడి
కించిన శుద్ధియగును గోమేధికము మాదీఫలరసమున నుడికించిన
శుద్ధియగు వైడూర్యము కరకతాడిరసముననుడికించిన శుద్ధియ
వును పచ్చలు చల్లతో నుడికించిన శుద్ధియవును మాణిక్యము ని
మ్మపండ్లరసముతో నుడికించిన శుద్ధియవును ఈనవరత్నములకు
శుద్ధులుచేయుప్రకారములు.

38. నవరత్నభస్మయోగము.

సీ. మాక్షికటంకణ మణిశిలగంధక దరదములీరసమును దాళకమును
అర్కక్షీరములతో నదువుగానిఖినూరి జెముడుపాలనుకొంత సేపునూరి
నవరత్నములనిండ నలదిగాడ్పార్చియు వజ్రపుమూసలో వరుసగాను
గజపుటంబులు మూడు గట్టిగావేసిన మృతిబొందుభస్మమౌ మృదువుగాను
గీ. వైనముగమీరువినరయ్య వైద్యులార, వజ్రవైక్రాంతములకొక్క వరుసగాను
పుటములనువేయుమనుచునుపుడమిలోన, విష్ణుబైరాగితో బల్కెవిశదముగను.

తా. మాక్షికమును, వెలిగారమును, మణిశిలయును, గంధకమును, ఇంగిలీకమును, పాదరసమును, తాళకమును, ఇవి అన్ని జిల్లేడుపాలనూరి జెముడుపాలను కొంతసేపు నూరి యదిరత్నములపైనిండరాచి గాల్పార్చి వజ్రపుమూసలోనుంచి మూడు గజపుటములువేసిన భస్మమవును. వజ్రములకును వైక్రాంతములకును శుద్ధులును భస్మమునుచేసేప్రకారమును ఒక్క రీతిగానె వేయవలసినది.

39. పాషాణముశుద్ధి.

సీ. పాషాణములశుద్ధి పటిమగావినరయ్య జంబీరరసముతో జామునూరి
అదిబిళ్ళచేసి యార్చిమూసనునిడి యొకజాముతేనెతో నొనరవండి

వెల్లుల్లిరసముతో వేసిననొకజాము విషముహరించియు విమలమవును
నింబపిత్తులతోను నిజముగానొకజాము వండినశుద్ధియౌ వరుసగాను
గీ. మూడుపాషాణములకెల్ల మూలమైన శుద్ధినీరీతిజేసిన సుఖమునిచ్చు
హానిదప్పించునౌషధ మమృతమనుచు, విష్ణుబైరాగితోఁబల్కె విశదముగను.

తా. పాషాణమును శుద్ధిచేయుప్రకారము నిమ్మపండ్లరసమున జామునూరి అదిబిళ్ళవలెజేసి ఆరించి పిమ్మదలోనుంచి యొకజాము తేనెతో వండవలయును వెల్లుల్లిరసము నొకజాము వేసిన విషముహరించి స్వచ్ఛముగానుండును నేపపిత్తులరసము ను ఒకజాముఉడికించిన శుద్ధియగును. ఉల్లిపాషాణమును గౌరిపాషాణమును దొడ్డిపాషాణమును యీమూడు పాషాణములకు శుద్ధి యీప్రకారముగాచేసిన పక్షమున సుఖమునిచ్చును. హానితప్పించివేసి ఔషధము అమృతాన్నరూపమవును.

40. నాభిశుద్ధి.

సీ. వినరయ్యజనులార విన్నపములురెండు పొత్తుదుంపయునాభి పొందుగాను
అందులోవసనాభి యనుకూలమైనదే శుద్ధిమీకెరిగింతు సూక్ష్మముగను
అడ్డెడుపంచిత మటికలోపలఁబోసి నాభినందులో నానవేసి
ఒకదినముంచియు నొగివసనాభియు చనుబాలఁగడిగిన చక్కగాను
గీ. సరసులీరీతిఁజేసిన సరసముగను, విషముతిక్కయు రెండును విరిగిపోవు
అన్నిరోగాలకిదియునుహర్షమనుచు, విష్ణుబైరాగితోఁబల్కె విశదముగను.

తా. విషములు రెండుఅనఁగా. పొత్తుదుంపయొకటి నాభియొకటికలవు. ఈరెంటిలోను వసనాభి ప్రశస్తమయినది దానిశుద్ధి చెప్పుచున్నాను అడ్డెడు పంచితము అటికలోపోసి యీనాభి అందులో నానవేసి ఒకదినము నాననిచ్చి తీసి చనుబాల

నుకడిగి ఆరించిన శుద్ధియవును. విషగుణములును తిక్కలును
ఈగుణములును పోవును. సమస్తరోగములును నగ్గును.

41. నేపాళములశుద్ధి.

సీ. నేపాళములశుద్ధి నేర్పుగావివరింతు గోవుమూత్రములోన గోమయంబు
గలిపియు రెండును గట్టికుండనుబోసి యవి యొలచియు వానియందుఁ జోసి
రేయును బవలును రెండురోజులువండి నీళ్ళనుకడిగిన నేర్పుగాను
అదియావుపాలను నరజామువండి నేతనునరజాము వేచినవియన్ని
గీ. దీసి యెండించినను శుద్ధి సిద్ధమగును, ఘనవైద్యులు మీరలు గట్టిగాను
మందులను వైచినను మీకు మంచిదగును, విష్ణువైరాగితోఁ బల్కె విశదముగను.

తా. ఆవుపంచితము లోను ఆవుపేడకల్పి రెండును కుండలోపోలి నేపాళములువలిచి ఆకుండలోపోసి రాత్రింబగళ్లు రెండురోజులువండి అవితీసి నీళ్ళనుకడిగి ఆవుపాలను అరజాము వండి నేతితో అరజాము వేయించితీసి ఎండించిన దివ్యమవును మీరు ఔషధములలోనుంచుకొనిన అనుకూలముగా నుండును.

42. శొంఠివగయిరాలశుద్ధి.

సీ. శొంఠిపైసున్నము సొంపుగరాచియు గాచినశుద్ధియుఁ గలుగునదియు
ఒగివహిన్నరసమున నొకజాముఎండింప వైదేహశుద్ధియా నయినముగను
చల్లలో మిరియాలు చక్కగ తడపియు వేచినశుద్ధియు వేగమవును
వాముసున్నపునీళ్ళ వండిననొకజాము హర్షమై యుండెడి నందటికిని
గీ. నీళ్ళ వెలిగారమున గల్పి నిప్పమీఁద గాచిననుశుద్ధిగలుగును కసరుబోయి
యింగిలీకము చనుబాల నెసఁగుశుద్ధి, విష్ణువైరాగితోఁ బల్కె విశదముగను.

తా. శొంఠిపైన సున్నము రాచి నిప్పులమీదను వేసిన శుద్ధియవును. పిప్పళ్లు చిత్రమూలరసమున తడిపి యెండనిచ్చిన శుద్ధియవును. చల్లతో మిరియాలు తడిపిన శుద్ధియవును. వాము

సున్నపునీళ్ళను ఒకజాము డికించిన శుద్ధియవును. ఇంగిలీకము చనుబాలను ఉడికించిన శుద్ధియవును.

సీ. పాలతుత్తము సన్నపాటిగుడ్డనుకట్టి సున్నపువంటచే శుద్ధివచ్చు
మాయూరతుత్తము మంచిపెరుగననూరి యుడికించి యాప్పైనను త్తమమగు
మణిశిలయనునది మంచిదిగాఁదెచ్చి జమిలిగుడ్డనుగట్టి జతనముగను
గోమూత్రముకొంత కొత్తకుండను బోసి మణిశిలపుల్లను మరగఁగట్టి
గీ. కుండలోనంచులోనిదికూర్చి మరియుమూఁడుదినములుయంత్రించినయుదయమీర
వండినవుశుద్ధివచ్చును వాటముగను, కృష్ణబైరాగితోఁబల్కె విశదముగను.

తా. పాలతుత్తము సన్నపాటిగుడ్డనుమూటఁగట్టి సున్నపునీళ్ళతో వండిన శుద్ధియవును. మైలతుత్తము పెరుగుతోనూరి యుడికించిన శుద్ధియవును. మణిశిల జమిలిగుడ్డనుకట్టిన మూట గోమూత్రము కొత్తకుండలో పోసి మణిశిల పుల్లనుగట్టి కుండ లోనంచులోనిదికూర్చి మూఁడుదినములు డోలాయంత్రమున వండిన శుద్ధియవును.

43. పాదరసశుద్ధి.

సీ. పాదరసమ్మును పాటించి విపరయ్య కందదుంపరసంబు కలగరాకు
వావిలజిల్లేడు వజ్రవల్లిరసమ్ము కలినీళ్ళుసిరిక కరకతాడి
రాజవృక్షరసంబు రాతిసున్నపునీరు చిత్రిదొగ్గలిపస్పు బత్తెపెటుగు
కరధూపమునునిమ్మ గలిజేరురసముల నొక్కొకరసముతో నొక్కజాము
గీ. నూనిగుడ్డనువడపోసి మానుగాను, సప్తదోషంబులనుపోవు చల్లగాను
ఔషధంబుల పొల్లపు హర్షమనుచు, విష్ణుబైరాగితోఁబల్కె విశదముగను.

తా. పాదరసముశుద్ధిచేయుప్రకారము—కందదుంపరసమును, గుంటకలగరాకు రసమును, వావిలాకురసమును, జిల్లేడు

పాలును, నల్లేరురసమును, కలినీళ్ళను, ఉసిరికకాయరసమును, కరకాయరసమును, తాడికాయలరసమును, రేలాకురసమును, రాతిసున్నపు నీళ్ళను, చిత్రికూరరసమును, దొగ్గలికూర రసమును, పచ్చిపసుపురసమును, గేదె పెరుగును, కరిదూపమును, గలిజేరురసమును, నిమ్మపండ్ల రసమును, యీ చెప్పిన రసములను ఒక్కొక జాము నూరి గుడ్డను వడపోసిన నేడు దోషములు పోయి చల్లగానుండును. ఔషధముల పాళ్ళకు హర్షముగానుండును.

44. తాళకముశుద్ధి.

సీ. పత్రితాళకమును పరిశుద్ధివినరయ్య పచ్చనరేకులిం పలుజేసి
ఆరేకులన్నియు నటికెలోపల బెట్టి అందుగోపంచిత మమరబోసి
పదమూడుజాతులు పటిమగామంటచే చక్కగాశుద్ధియౌ సరసముగను
శుద్ధియౌనొకరోజు సున్నముతోనెండ జంబీరరసమున జాముశుద్ధి
గీ. ఔషధపుపాళ్ళకిచియును నంటియుండు, శుద్ధిగలిగినజనులకు సుఖమునిచ్చు
శుద్ధిగాకున్నరోగుల సుఖముచెడును, విష్ణుబైరాగితో బల్కె విశదముగను.

తా. తాళకము రేకులుగావలిచి అవికుండలో బెట్టి పంచితముపోసి పదమూడుజాములు పటిమగా మంటవేసిన అనుకూలమయినటువంటి శుద్ధియవును. ఒకదినము సున్నపునీళ్ళతోనువండ శుద్ధియవును. నిమ్మపండ్లరసమున నొకజాముఉడికించిన శుద్ధియవును. ఔషధములలోనికి అనుకూలముగానుండును. శుద్ధియయినతర్వాత శుభమునిచ్చును. శుద్ధిగాకున్నపక్షమున సుఖముచెడిపోవును. అని విష్ణుమూర్తి బైరాగితో విశదగా చెప్పినాడు.

45. గంధకశుద్ధి.

సీ. ఘనులారవినరయ్య గంధకశుద్ధియు కలినీళ్లు కలబంద కలగరాకు
ఆవుపాలును ఘృతమడ్డసరమ్మును మొగిలిగల్జేరు మును మోదుగయును
ఇన్నిరసంబులు నివి చట్టిలోఁబోసి చట్టిమీదనుబట్ట సర్దికట్టి
గంధకముపొడిగ గట్టిగానూరియు గుడ్డపైబోసియు కూర్మితోను
గీ. బొగ్గునిప్పులు బొరుసులోఁబోసిమటియు| చట్టిమీఁదనుబెట్టినచక్కగాను
పచ్చజొన్నలరీతిని బారుననుమ| విష్ణుబయిరాగితోఁబల్కె విశదముగను.

తా. గంధకము శుద్ధిచేయు ప్రకారము కలినీళ్ళును, కలబందయు, గుంటకలగి రాకురసమును, ఆవుపాలును, ఘృతమును, అడ్డసరము, గలిజేరు, మొగలిరసములును, మునుమోదుగరసమును ఈరసములన్ని ఒకచట్టిలోబోసి ఆచట్టిమీదను బట్టవేసెనగట్టి బొగ్గునిప్పును బొరుసులోబోసి చట్టిమీదను పెట్టిన పచ్చజొన్నలవలె కుండలోనికి దిగును. అమృతశిల గంధకమవును.

46. తామ్రశుద్ధి.

సీ. రాగిరేకులువేసి రంగుగాఁ గాల్చియు నులవనీళ్లనుముంచి యుంచవలయు
తరువాతదీసియు తరుచుగాఁగాల్చియు మత్స్యాక్షిరసమున మరలముంచి
తీసికాల్చియునది తింత్రిణీరసమున ముమ్మారుగాల్చియు ముంచవలయు
ఏడుమారులుగాల్చి యెమ్మెచల్లనుముంచ శుద్ధిగలుగునిది శుభమునిచ్చు
గీ. అధియుఁదగ శుద్ధిగాకున్న హానివచ్చు| బుద్ధిమంతులునెవ్వరైన భూమిలోన
సరసముగఁ జేయుఁడీరీతిచక్కగాను|విష్ణుబయిరాగితోఁబల్కె విశదముగను.

తా. రాగిరేకులు ఎఱ్ఱగాఁగాల్చి ఉలవనీళ్లనుముంచి తరువాత దీసి తరుచుగా కాల్చి పొన్నగంటి రసములో ముంచి తిరుగ దీసి కాల్చి చింతాకు పసరులో ముమ్మారు ముంచి యే

దుమారులు కాల్చి యేడుమారులు పులిచల్లలో ముంచిన శుద్ధి
యవును. ఈతామ్రము శుద్ధికాకపోయిన హానివచ్చునుగనుక
చక్కగా పయిన చెప్పినప్రకారము శుద్ధిచేయవలసినది.

47. పంచలవణశుద్ధి.

సీ. లవణమ్ము సైంధవలవణమ్ము కలితోడ మర్ధించియార్చిన మంచిశుద్ధి
సౌవర్చలవణమ్ము సరసమౌ గోమూత్రమున శుద్ధిపొందును ముదముమీర
లక్ష్యంబుగల బిడాలవణంబుచల్లచే మర్దించియెండింప మహిమగలదు
గలిజేరురసమును కాచలవణమును గలిపియెండించినగలుగుశుద్ధి
గీ. తింత్రిణీపత్రిరసమును దీసితడిపి ముఖ్యముగవేచశుద్ధి సముద్రలవణ
పంచలవణాలశుద్ధియీపగిదినను మ విష్ణుబయిరాగితోఁ జెప్పెవిశదముగను.

తా. సైంధవలవణము కలిబోసినూరిన శుద్ధియవును. సౌవర్చలవణము గోమూత్రమున నూరి యార్చిన శుద్ధియవును. బిడాలవణము పులిచల్లతో మర్దించి యెండించిన శుద్ధియవును. చింతాకు రసమున దడిపి సముద్రలవణము వేచిన శుద్ధియవును. అయిదులవణములశుద్ధులు నీకీ గాజేయవలెను.

48. గుగ్గిలము శుద్ధి.

సీ. వినరయ్య మీరలు విమలమౌ సున్నపు నీళ్లనుమర్దించి నేర్పుగాను
ఆవుపంచితమును నరటిసానయుఁగల్పి కుండలోఁబోసియుఁ గూర్మితోడ
యంత్రానఁ దగరె ను యామముల్వండించి చల్లార్చననుశుద్ధిచక్కగాను
సారిదిగుగ్గిలమును కరకతాడిరసాన వరగడెనూరియు వనువుగాను
గీ. ముద్దగాఁజేసి గుడ్డనుమూటగట్టి నాల్గుగడియలు వండిన నయముగాను
శుద్ధివచ్చును జనులకు సుఖముననమ| ష్ణుబయిరాగితో బల్కె విశదముగ

తా. విమలము శుద్ధిచేయుప్రకారము. గుగ్గిలము సున్న
పునీళ్లనునూరి ఆవు పంచి మును, అరటిచెట్టు రసమును, క

ఈమూడురసములును కుండలో సి యీవిమలము మూ గట్టి పుల్లనువేళ్లాడగట్టి కుండలో మీదనుంచి డోలాయంత్రమున రెండుజాములు వండి చల్లార్చిన శుద్ధియగును. ఈగుగ్గిలము కర కతాడికా లరసమున అరగడియనూరి అవి ముద్దచేసి గుడ్డను మూటగట్టి నాలుగుగడియలు వండిన శుద్ధియై మానవులకు శుద్ధినిచ్చును.

4 1 ఇంగువశుద్ధి, 2 యవక్షారశుద్ధి, 2 సజ్జాక్షారశుద్ధి సజ్జాకారశుద్ధి, గజపిప్పళ్ల శుద్ధి.

సీ. కలిసజ్జక్షారము కలి మర్దించిన నంతలో శుద్ధియౌ నారెనేని
రెండాపుకడుగుల యవక్షారమునునూరి తడిపియార్చినశుద్ధి తిప్పకుండ
సజ్జకారము శుద్ధి చనుబాలనూరి నీడనార్చినశుద్ధినిజము గాను
గట్టిమూకుటిలోన గజపిప్పలిం సి వేధినశుద్ధియౌ వేగమవును
గీ. అరయవరవిందరసమును నమరం సి యింగువయు జామునూ న ని ఉద్ధి
శాస్త్రసమ్మత మిదిమీరు సల్పు డనుచువిష్ణుబయి రాగితో బలె విశదముగను

. కలితోను సజ్జా రము కలియనూరి ఆర్చిన శుద్ధి యౌను రడవు కడుగుతోను యవక్షా ముతడి యార్చిన ద్ధియౌను సజ్జాకారము చనుబాల నుడించిన శు యగును గజపిప్పళ్ళు మూకుట్లో వేసి వేయించిన శుద్ధియవును తామ ర ముదీ యింగువ జామునూరిన శుద్ధియవును ఇదిశాస్త్రసమ తమయిన.

0 బంగారముశుద్ధి.

సీ. గారుశుద్ధిని బా గావివరయ్య వెలిగార నుగ గి
రొమ్మ రేవలంజే జ్జబురదని డ నలది న శ్మినార్చి

యా రేకులుగడిగి యావుపాలనుజాము నుడికించఁగాఁజాలయుత్తమమవు
ఉడికించవలెవెన్క నులవనీళ్లనుజాము పటిమగానుడికించి పంచిత్రమున
గీ. కలినినొకజాముడికినను గట్టిగాను। కల్మషముబాసి కనకము కాంతివచ్చు
నెవరు నీరీతి చేసిన నెన్నికనుచు। విష్ణుబయిరాగితోఁబల్కె విశదముగను.

51 సూతకభస్మము.

సీ. బడబాగ్ని మూలము పటికదుత్తూరము కలబంద పేరండ కటుకత్రయము
ఆ లునుప్పును నార్ద్రక సౌవీర మునువీటిలో సూతము విడవలతొ
కల్వమ్మునం బెట్టి కలియంగమర్దించి కుప్పియగాఁజేసికుండలోన
సాముద్రిమునుబోసి సరగుననిదిబెట్టి మీఁదసాముద్రంబు మిన్న జేసి
కుండపైమూకుడు కుదురుగాఁజేసియు గుడ్డమన్నునుజుట్టి గురిగజుట్టి
గీ. బాగుగాపొయిమీఁద భాండమ్ము బెట్టియు పదిజాములునుమంటపెట్టఁజేసి
శీతలంబునఁదీసి శీఘ్రముగనుచుట్టి చుట్టుమన్ను చదరగ సారిదిజేసి
గీ. బట్టదీసిన పైకుండబట్టియుందు, తెల్లగాభస్మమైయుండు తేజమెసఁగ
సూతభస్మంబుచేసెడినూటియిదియు, విష్ణుబయిరాగితోఁబల్కెవిశదముగను

తా. చిత్రమూలము వేరును, పటికయు, ఉమ్మెత్తవే
రును, లబందయును, ఆముదపు వేరును, శొంఠి, పిప్పలి, మిరి
యా , ఆవాలును, ఉప్పును, అల్లమును, సౌవీరమును, వీ.
అ ను, పాదరసము నూరి కల్వములో ఉంచి మర్దిం
ప్పజేసి కుండలో ఉప్పుపోసి ఆపైని ఈకుప్పెపై ఆమీఁదను
ప్పుపోసి కుండమీద మూకుడు కుదురుగాజేసి గుడ్డజుట్టి మన్ను
చుట్టు మెత్తి యీకుండ పొ---మీద బె పదిజాములు మంట
బెట్టి చల్లారినతర్వాత సి డ అంచుచుట్టుమన్ను విప్పివేసి
కు వి ము డు తీ.న మూకుడును పట్టి కొని ఒదును.

52. రసభస్మగుణము.

సీ. పారదభస్మము పటిమజెప్పెదనయ్య శొంఠిపొత్తునుజేసి సొంపుగాను
అ౦ రసంబున నదిగడెన్మర్దించి ఆయిదుపూటలుదినుడౌవధమును
సప్తదినమ్ములు చప్పిడిచేసియు నెనిమిదింటనునుప్పు దినఁగవలయు
పక్షంబునీరీతి పథ్యంబుజేసిన వాతగుల్మములను వాయువులను
గీ. మూర్ఛగళరోగశూలలుమూత్రకృఛ్రి,గండమాలలుకుష్ఠువుల్ కడకుఁదొలఁగు
కడుపునొప్పులుమాన్పునుకఫమునడఁచు, విష్ణుబైరాగితోఁబల్కెవిశదముగను.

తా. పాదరసముయొక్కగుణము. శొంఠి యీభస్మము లోవేసి చిత్రమూలపురసమున ఒకగడియనూరి అయిదురోజులు పుచ్చుకొని యేడురోజులు చప్పిడి అన్నము తినవలయును. ఎనిమిదవరోజున ఉప్పువేసుకొనవలెను. పదునేనురోజు లీలాగు పథ్యముజేసిన వాతగుల్మములును, వాయువులును, మూర్ఛరోగములును, గళరోగములును, శూలలును, మూత్రకృఛ్రిరోగములును, గండమాలరోగములును, కుష్ఠరోగములును కడుపునొప్పులును మానును. కఫములణఁగును.

53. అభ్రికభస్మము.

సీ. వైద్యులందఱుమీరు వరుసగావినరయ్య యభ్రికంబులునాలుగవనిలోన
అందువాల్గిటనొక్క డమృతంబుసరివచ్చు కృష్ణాభ్రికంబును -ర్తితోను
రాతిరోట నదియుంచజముగదంచియు కలిబోసికాచిన గలుగుశుద్ధి
కలువంబునవిడియు కలితోడమర్దించి మూకుడులోబెట్టిమూతగప్పి
మూడుపుటమ్ములుముదమొప్పఁగావేసి యది యావుపాలతో నమరనూరి
గజపుటంబులుమూడు గట్టిగావేసియు వర్కక్షీరముచేత నారవేసి
గీ. కుంజరాశనరసమునఁ గూ మూఁడు, మఱియునులవలనీభ్ళను మరఁ నాఱు
నిన్నిపుటములభస్మమా పుగాను, ఔషధంబుల నిడవ హర్ష గను

తా. వైద్యులందఱు వినవలసినది. భూమియందు నాలుగు అభ్రికములుగలవు. ఇందులో అమృతముతో సమానమయినది కృష్ణాభ్రికము. ఆయభ్రకమును రాతిరోటను వేసి చూర్ణముగాదంచి కలిపోసిఉడికించిన శుద్ధియవును. ఇది కల్వములో పెట్టి కలితో మర్దించి మూకుడులో బెట్టి పయిన మూకుడు గప్పి కలినీనూరి యది మూడు పుటములు వేసి తరువాత జిల్లేడుపాలతోను, రావి చెక్కరసాననూరి మూడుపుటములు వేసి మ యూడలరసాననూరి మూడుపుటములు వేసి యులవనీళ్ళను నూరి మూడుపుటములు వేసి యిన్నిరసములచేతను పుటములు వేసినయుక్తమయిభస్మమవును. ఔషధమువాడుకకు అనుకూలముగానుంచవచ్చును. ఈతీరుగ వేసినభస్మముబహుశ్రేష్ఠమవును.

54. సింధూరభస్మము.

సీ. అభ్రికసిధూర మదిచేయువిధము విను డయ్యాచెప్పెన పెద్దలార
కలబంద కానగ గలిజేరుసర్పాక్షి పొన్నగంటినుగంధి పాలఃపుమిాఱ
దుష్టుపుపెస్నేరు దూలగొండియునుప్పి కారుములగనల్ల కలఃపదుంప
భూతులసి పలాశముంమలఃభృంగియు నేలగుమ్మడియును నేలతాడి
వావిలడ్డసర బు వాకు గదంబ జెముడుఃజంబును నిమ్మ క్రమముగాను
ఒక్కొక్కరసముల నొక్కొక్క దినుసును మర్దించిపుటములమరగ వేయ
అభ్రకసింధురం బద్భుతమ్ముగ సురలకు సుధరీతిన్ సులభముగను
గీ. జనులకమృతంబునిదియును జగతిలోన,నిదియుభక్షించువారికినిహముపరము
మృత్యుభయమునుదప్పించుముదమునిచ్చు,విష్ణుబైరాగితోబ విశదముగను

తా. అభ్రికసింధూరముచేయు [illegible] రము [illegible] ప్పెదను. కల-ందను, గానుగ [illegible] గల రును సర్పాక్షి [illegible] పొన్నగంటిని

సుగంధిని, దుష్టపురసంబును, పెన్నేరును, దురదగొండియును, నుప్పిరసమును, కారుములగాకును, నల్లకల్వమంపలును, భూతులసియు, మోదుగయు, గుంటకలగరయు, బోడసరమును, నేలగుమ్మడియు, నేలతాడియు, వావిలియు, అడ్డసరమును, వాకుడును, కడిమి, జెముడును, నేరేడును, నిమ్మరసమును, ఒక్కొక్కరసమును ఒక్కొక్కదినము మర్దించి ఒక్కొక్కపుటము వేసిన అభ్రకసింధూరమవును. దేవతలకు అమృతము ఎటువంటిదో మానవులకు ఈయభ్రకసింధూరము అటువంటిది. మృత్యుభయము దప్పించి సంతోషము నిచ్చును.

55. ఉక్కుభస్మము.

సీ. ఉత్తమమైనట్టి యుక్కురాపిడిజేసి పరగనూనెనుజాము వండవలయు
జలములతోఁగడ్గి జామెండలోఁబెట్టి నల్లతుమ్మరసమ్మునణోగిబోసి
అదినాల్గుగడియలు నమరవండియు నార్చి తీసివేగంబున దివ్యముగను
జంబువృక్షరసాన జాముసేపుడికించి మర్దించియెండించి మరలదాని
ఆమలకరసాన నరజామునుడికించి యొగినూరియెండించి యున్నదాని
తింత్రిణీరసముతో తిరగంగనుడికించి యెండించినుడికించి యెసఁగవేగ
ములగతోనూరియు నుదముతో నెండించి గోమూత్రమునగా గొప్పగాను
గీ. మూకిటను యామీద మూతగప్పి, గజపుటము వేసి వట్టయిన గట్టిగాను
భస్మమైయుండునిదియును భాసురముగ, షణ్ణవైరాగితో బల్కెవివరముగను.

ఉత్తమమైన ఉక్కురాపిడిగా గోసి నూనె నొక జాము వండించి అది నీళ్ళుపోసి కడిగి ఒకజాము ఎండించి నల్లతుమ్మరసముపోసి నాలుగుగడియ వండించి దితీసి నేరేడురసాన జాముడికించి యెండించి మరల దానిలో నుసిరికాయ

రసాన నాలుగుగడియ లుడికించి నూరి యెండించి చింతాకు రసాన తిరుగనుడికించి యెండించి మర్దించి యిది ములగాకురసాననూరి యెండించి గోమూత్రాన నుడికించి యిది మూకుట్లో పెట్టి ఆపయిన మూకుడు గప్పి గజపురము వేసిన మిక్కిలి ప్రకాశమానముగా నుండును.

56. ఖడ్గభస్మము.

సీ. డ్గభస్మంబును కల ంబు‌లో బెట్టి వినరాగిరసమున విడియనూరి
దిబిళ్లలనుజేసి యా ్ర మూకిట బెట్టి ఆర్నొకగజపుర మమర వేసి
తిప్పతీగరసము తీసిమర్దించియు పుటము లేడిటువేయ బొల్పుగాను
ఆవుపంచితమునవర లేక తెగనూరి యెండించిపురములు నేడువేయ
మహాపాకురసాన మరుసు గానూరియు నార్పిపురము వేయ నైదురెండు
అర క్షీరముతోడ ననువుగమర్దించి గజపురములు నేడు గాగజేసి
యిక్షురసమ్మున నిది నూరివిడువక వడిగజపురములు వరుస నేడు
గీ. ఇన్ని పురములు వేయగానినునికాంతి, అవునులోహంబుమిక్కిలియందముగను
జనములీరీతిలోహంబు సలుపుడనుచు, విష్ణువైరాగితో ఁబల్కెవిశదముగను.

తా. కటారికోసిన రాపిడిభస్మము కల్వాననోసి చెము డుకాడల రసాననూరి అది బిళ్ళచేసి మూకుట్లో పెట్టి యేడు గజపురములువేసి ప్పతీగరసాననేడుపుట లువేసి దుష్టుపాకు రసమున నూరిఆర్పియేడు రములువేసి జిల్లేడుపాలతో నేడుపుర లు [illegible] చెరుకుఆకురసాన నే[illegible] రములువేసి ని[illegible] పండ్లరసాన పురములు వే[illegible] న్నిపురములును నీలాగున [illegible]న సూర్య కాంతి వచ్చు[illegible]. ఈచందము లోహము అవును

57. బంగారుభస్మము.

సీ. బంగారురేకులు బలువుగావేయించి భస్మమువేయుట బాగుగాను
మాదీఫలంపాన మరిరసభస్మము గడియమర్దించియు గట్టిగాను
బంగారురేకుల బట్టించివత్తుగా మూసలోబెట్టియు మూతగప్పి
గొప్పపిడకలతోడ గొప్పపుటమువేయ బంగారుభస్మమూ భాసురముగ
గీ. ప్రజలునీభస్మముందిన్న బ్రబలముగను, రాజ్యమును సిరియుసంపదరాజసమును
గట్టిగానెవరుజేసిన గల్గుననుచు, విష్ణుబైరాగితో బల్కె విశదముగను.

తా. బంగారు పల్చని రేకులుగా వేయించి మాదీఫల రసముతో మంచిరసభస్మమునూరి యీ రేకులకు వత్తుగా పట్టించి మూసలోనుంచి మీదను మూసమూసి ఆవుపేడపిడకలతోను గొప్పపుటమువేసిన బంగారము రేకులు భస్మమగును మానవులి భస్మమును పుచ్చుకొనిన రాజ్యమును, సిరిసంపత్తునుగలుగును.

58. కాంతభస్మయోగము.

సీ. కాంతపురాళ్ళను కాల్చి పుల్లనిచల్ల ముంచినశుద్ధియౌ ముదముమీర
గంధకమరపాలు కాంతంబులోపెట్టి కొండపిండియునొమ్ము గొరవిడాకు
ఆస్ఫోటరసమును నాకింశుకంబును నిమ్మపండ్లరసాన నింపుగాను
ఒక్కొక్కరసముతో నొక్కొక్కయామమునూరిమూసను బెట్టితోరముగను
గీ. నైదుపుటములువేసిన మోదుగను, కాంతభస్మము నైయుండు ఘనతమిగుల
ఔషధంబులనిడుటకు నలవియవును, విష్ణుబైరాగితో బల్కె విశదముగను.

తా. కాంతపురాళ్ళు అనగా సూదంటురాళ్ళు ఎర్రగా కాల్చి పులిచల్లలో ముంచిన శుద్ధియవును. కాంతములోన గంధకము అరపాలు పె- కొండపిండియాకు రసమును కొమ్ము గొలిమిడాకు రసమును, జిల్లేడురసమును, మోదుగ రసమును,

నిమ్మపండ్ల రసమున్ను, ఒక్కొక్కరసముతో నొక్కొక జాము మర్దించి మూసలో బెట్టి అయిదుపుటములు వేసిన భస్మమయి యుండును ఔషధములలోనికి అనుకూలమయియుండును.

59. కాంతసింధూరరసము.

సీ. కాంతభస్మములోనగల్పి హింగుళము సమము రెండును జేసి సరసముగను
మక్కటరసమునమర్దనజేసియు నెఱ్ఱమన్ను నమూస యొండజేసి
యామూసలోనుంచి యాపైనమూసియు యెఱ్ఱపంకము మెత్తి యెసగనార్చి
గజపుటంబులుమూడు ఘనముగా వేసిన బాలసూర్యునిబోలి భాసురముగ
గీ. కాంతసింధూరమువనయ్యె నులకిదియు, నేలకలవంగదాల్చినియేకముగను
గల్పిశర్కరతో దిన్న కాంతివచ్చు, విష్ణుబైంగితో బల్కె విశదముగను.

తా. కాంతభస్మమును ఇంగిలీకమును సమముగా జేర్చి దూలగొండరసాన మర్దించి యెఱ్ఱమన్ను మూసజేసి యెండించి ఆమూసలోనిదియుంచి యాపైన మూతమూసి యెఱ్ఱబురద రాచి యార్చి మూడు గజపుటములు వేసిన పొద్దుపొడుపును బోలినటువంటి ప్రకాశమానమైన కాంతిగలిగిన సింధూరము ఘనులయినవారికి యాలకులును, లవంగములును, దాల్చినిచెక్కయు నేకముగానూరి కలిపి యీయౌషధమును పంచదారతో నిచ్చిన చాలకాంతి గలుగును.

60. తాళకభస్మము.

[illegible]కభస్మ[illegible] ధవళితంబగురీతి తెలిసినంతదిమీకుం దెల్పువాడ
[illegible]పండ్లరసాన నిజతాళకమ్మును బింకముగానూరి బిళ్ళచేసి
[illegible]నార్ధక్షార[illegible] శ్వేతక్షార [illegible] క [illegible] దన బోసి [illegible] గాను
[illegible]కాగములు [illegible] వాబిళ్ళనుంచి [illegible] సమన్నింట మూయగ

కుండనుపొయిమీఁద కుదురుగానుంచియు మూకుడొకటిపైన మూతగప్పి
పదిజాములనుమంట పటిమతో వేసిన తేటయౌభస్మమై తేజరిల్లు
తోడభస్మము వెన్నతో దిన్నయపుడు జ్వరములన్నియు వేగ జరుగుచుండు

గీ. రోగములు బాఁపిపోవును రోజులణఁగు, వాతపైత్యములు కష్టముల్ వదలుచుండు
తాపములువాంతిజాడ్యముల్ తంద్రగుణము విష్ణుబైరాగితో బల్కె విశదముగను

తా. తాళకభస్మము తెల్లగానగుప్రకారము. తాళక
ము నిమ్మపండ్లరసమున నూరి బిళ్ళచేసి ఉత్తరేణిబూడిదను,
గావికట్టెల బూడిదను రెండునుకలిపి కుండలోఁబోసి ఆబూడిద
లమధ్యను ఈబిళ్ళనుంచి చుట్టును చూరుగా కట్టడమును, ఆ
కుండ పొయిమీఁదనుంచి పయిన మూకుడుమూసి పదిజాము
లు గాఢాగ్నిమంటవేసిన తెల్లగా భస్మము ప్రకాశించుచుండు
ను. ఈభస్మము వెన్నపూసనుకలిపి పుచ్చుకొనిన జ్వరములన్ని
యు జడిసిపోవును. రోగములు పాఁపిపోవును. రోజుగుణములు
మానును. వాతమును, పైత్యమును, కష్టమును వదలిపోవును.
తాపమును వాంతి జాడ్యమును, తంద్రిగుణములును వదలి
పోవును.

61. కాంస్యశుద్ధి.

సీ. కంచుశుద్ధివిధాను గట్టిగావినరయ్య చింతాకుపసరున శీఘ్రముగను
పదినూర్లుగాల్చియు పసరులోముంచిన కంచుశుద్ధియగును గడియలోన
కంచుతో సమమును గంధకమునువెట్టి యర్కక్షీరముతోడ నదియునూరి
ఆకంచురేకుల కాఁరాఁబట్టించి వజ్రిమూసనువేసి వరుసగాను

గీ. సప్తపుటములువేసిన సరసముగను| భస్మమైయుండుమూసలో భాసురముగ
ఔషధంబులపాళ్ళకు నమృతమిదియు, విష్ణుబైరాగితోఁబల్కె విశదముగను.

తా. చింతాకుపసరు బోరుసులోపోసి పదిమార్లు ఈ కంచు రేకులకాల్చి పసరులోముంచిన కంచు శుద్ధియవును. గడియలో కంచు రేకులకు సమముగా గంధకము పెట్టి జిల్లేడుపాలను నూరి యీ రేకులకు ఆగారగపట్టించి యేడుపుటములువేసినఅది ప్రకాశమానమయిన భస్మమవును. ఔషధములపాళ్ళకు ఆకృతిస్వరూపమయి యుండును.

62. కంచుభస్మయోగము.

సీ. కంచుభస్మమురస గంధకదరదము లివినాల్గుసమముగ నింపుజేసి
అశ్వత్థమోదుగ హంసపాది కుంజంబు దూలతామర నల్లతుమ్మ నిమ్మ
ఒక్కొక్కరసముతో నొక్కొకదినమును నూరిమూసనునిడి తోరముగను
ఆరునొక్కపుటమ్ము లమరంగవేసిన బాలసూర్యునిమించు భాసురముగ
గీ. కంచుసింధూరమవునయ్య ఘనులుబొగడ, అల్లమనుపానమౌషధ మడ్డిగెత్తు
అనుదినంబునుదిన్నను నఘము బాయు, విష్ణుబైరాగితోబల్కె విశదముగను.

తా. కంచు భస్మమును, రసమును, గంధకమును, ఇంగిలీకమును, ఇవి నాలుగు సమముజేసి రావిచెక్క రసమును, మోదుగచెక్కరసమును, హంసపాదియాకు రసమును, నేరేడు చెక్క రసమును, దూలతామరరసమును, నల్లతుమ్మరసమును, నిమ్మపండ్ల రసమును, ఒక్కొక్కరసముతో ఒక్కొక్కదినము మర్దించి మూసలోనుంచి యేడుపుటములువేసిన బాలసూర్యుని మించినటువంటి సింధూరమవును. కంచుసింధూరము ఇది శ్రేష్ఠమని అధికులు సంతోషింతురు. అల్లపురసాన అనుపానముజేసి అడ్డిగెత్తు ఔషధము నిత్యమున్ను ఈభస్మము తిన్నవారికి పాపము హరించిపోవును.

63. వంగనాగముశుద్ధి.

సీ. వంగనాగముశుద్ధి పరగెడుభస్మము అజమూత్రముమజ్జిగ యావుపాలు
నులవనీళ్ళునునూనె యుస్త్రియాకురసాన నుడికించినమశుద్ధి యుత్తమమవు
పత్రితాళకమును పాలాశరసమున నూరి రేకులరాచి తోరముగను
మూకుడులోబెట్టి మూతమూకుడుగప్పి పుటమొండువేయుడీ పొలుపుగాను
గీ. సాంగశీతలమునదీసి చక్కగాను, వాళ్ళకును భస్మమునమంచె బాటియగును
అరయవింశతిమేహము లంతరించు, విష్ణుభైరాగితో బల్కె విశదముగను.

తా. వంగము సీసము శుద్ధిభస్మప్రకారము ఏలాగంటే మేకపంచితమును మజ్జిగయు ఆవుపాలును ఉలవనీళ్ళును నూనెయును ఉస్త్రియాకురసమును వీట్లచేతను ఉడికించిన శుద్ధియగును పత్రితాళకమును మోదుగచెక్క రసమునునూరి తగరపురేకులకునిండ రాచి మూకుడులోపెట్టి పైన మూకుడు మూతగప్పి ఒకపుటమువేసిన భస్మమవును. చల్లారినతర్వాత తీసిన ఔషధముపాళ్ళకు అనుకూలముగా నుండును. ఇరువది మేహములకు పెట్టవచ్చును.

64 వంగసింధూరము.

సీ. వంగసింధూరము వరుసమీకెరిగింతు అజమోదరసమును నద్దసరము
బోడసరమ్మును బోసిమర్దించియు తమలపాకురసాన తరచినూరి
ప్రమిదలోబెట్టియు ప్రమిదమీదనుగప్పి నాలుగుపుటములు నయముతోడ
వరుసగావేసిన వంగసింధూరమా జనులెవ్వరునుదిన్న జాడ్యములును
గీ. మూత్రకృచ్ఛ్రము మేహముల్ మూలవ్యాధి తాపమునగక్త కాసయుతంద్రిగుణము
ఇన్నిరోగంబులనుదియా యుడంచు, విష్ణుభైరాగితో బల్కెవిశదముగను.

తా. తగరము సింధూరము చేయు ప్రకారము చెప్పెద ను. వాము, అడ్డసరమును బోడసరమును బోసి మర్దించి తమలపాకు రసాన మర్దించి ప్రమిదలో బెట్టి పైని మూసి నా పుటములు వేసిన నిది వంగసింధూరము. ఇది మొదరు పుచ్చుకొన్నను జాడ్యములు మూత్రకృచ్ఛ రోగములును మేహరోగములును, మూలవ్యాధులును, తాపములును రక్తకాసలును తందరగుణము లును ఇన్ని రోగములకును ఇది యియ్యవచ్చును.

65 రజితభస్మయోగము.

సీ. వెండియు రేకులు వేయించి పలుచగాఁ బోతుకాకరరసము దగఁదీసి ఆరేకులన్నియు నారసమ్మునఁ గాల్చి ముంచినశుద్ధియౌ నంచితముగ కాకమాక్షికమును గల్వంబులోఁ బెట్టి యర్కక్షీరముతోడ నరయనూరి యారేకులకునిండ నంటించి యార్చియు మూకుడులోఁ బెట్టి మూతగప్పి

గీ. గజముపొడవున పుటమును గట్టిగాను| వేసినను వెండిభస్మమౌ వేగముగను ఆద్దిభక్షింపుమన్నను నఘము బాయు| విష్ణుబైరాగితోఁ బల్కె విశదముగను

తా. వెండి రేకులు పలుచగా వేయించి పోతుకాకర దుంప రసముదీసి ఆ రేకులన్నియు ఆరసములో పలు ముంచికాల్చి నశుద్ధియౌను. కాకమాక్షికము జిల్లేడుపాలతో నూరి ఆ రేకు లకు పట్టించి ఆర్చిమూకుడులో నుంచి మూతగప్పి గజపుటము వేసిన భస్మమవును. ఈ వెండిభస్మమును దినిన పాపములు పోవును.

66 శుద్ధిజేసిన గంధకము పుచ్చుకొనుప్రకారము.

సీ. పార్వతీవీర్యము పరిశుద్ధిగాజేసి త్రిఫలము లేలకుల్ త్రికటుకములు ... గానూ యు గంధకమునఁగల్పి ఘృతము సమ్మనగాఁగ హద్దు జేసి

అనుదినంబును నాజ్యమనుపానములనిది యనుభవించఁగవలె మాషణముగను
పప్పువన్నము నేయి పాలును పెరుగును పలుచనిచారునుపథ్యమిదియు

గీ. మండలము సేవజేసినమానవులకు। కుష్టువ్యాధులురోగముల్ కూలిపోవు
నాయు రారోగ్యమైశ్వర్యమధికమగుచు। విష్ణుబైరాగితో జెప్పె విశదముగను.

తా. గంధకము పరిశుద్ధినిజేసి కరకకాయలు, తాడికాయలు, ఉసిరికపప్పును, ఏలకులును, శొంఠిపిప్పలిమిరియము లును ఇవి యన్నియు చూర్ణముచేసి గంధకములోగలిపి రోజునకు అరతులమువంతున రేపుమాపును నిర్ణీతముచేసి నిత్యమును నేతితో అనుపానము చేసికొని పుచ్చుకొనవలెను. పప్పు, అన్నము, నేయి, పాలు, పెరుగు, పలుచని చారునుపథ్యము. నలుబదిరోజులు ఈలాగున పుచ్చుకొనినవారికి కుష్టురోగములుమానును. ఆయువును, ఆరోగ్యమును, ఐశ్వర్యమును అధికమవునని విష్ణువు స్పష్టముగాఁ జెప్పినాడు.

ఇది బయిరాగి చేసిన ధన్వంతరి విజయమునఁ

దృతీయాశ్వాసము. శ్రీ. శ్రీ. శ్రీ.

ధన్వంతరివిజయము.

చ తు ర్థా శ్వా స ము.

—ooo—

67 సూతికాభరణము.

సీ. తాళకమునునాభి తామ్రిముమణిశిల పార్వతీంద్రియమును పారదమును
అమృతవంగములోహమభ్రినాగంబును హేమటంకణకాంతహింగుళములు
శొంఠిపిప్పలిమిర్య సోపునేపాళము తారభస్మమునీలి తప్పిటమును
శంఖితుత్తక్షార జాజీఫలంబులు మత్స్యకూర్మమయూర మనుజమకరి
ఛాగశార్దూలము శశవిధచేదుల సమభాగములుగూర్చి సంఖ్యతోను
కల్వంబులోనుంచి ఘనమేఘనాదము చిత్రార్ధజంబీర శ్రితులసిని
అయిదుపూటలునూర నమృతమవునుమాష మాత్రిపరిమాణము మాత్రగానిన
గీ. శూచికావాతసర్వాంగ శుష్కవాత, పక్షవాతము తాపముల్ పారిపోవు
సూతికాభరణమ్మిది శుభముకలది విష్ణుబైరాగితో బల్కె విశదముగను.

తా. తాళకమును, వసనాభియు, తామ్రిభస్మమును, మణిశిలయును, గంధకమును, పాదరసమును, గరళమును, తగరభస్మమును, లోహమును, అభ్రికభస్మమును, సీసభస్మమును, బంకారపు భస్మమును, వెలిగారమును, కాంతభస్మమును, ఇంగిలీకమును, శొంఠిపిప్పలి మిరియములును, నేపాళములును, వెండిభస్మమును, నీలిమందును, సత్తుభస్మమును, శంఖభస్మమును, మయిలుతుత్తమును యవాక్షారమును, జాజికాయలును, చేపచేదును, తాబేటిచేదును నెమలిచేదును, మనుష్యులచేదును, మొసలిచేదును, మేకచేదును, పెద్దపులిచేదును చెవులపిల్లి చేదును, దున్నపోతు చేదును, ఇవి యన్నియు సమ

భాగములుచేసి కల్వములోనుంచి నెమలిచెక్కరసమునను త్రిమూలపురసమునను, అల్లపురసమునను, నిమ్మపండ్లరసమునను, తులసిరసమునను, ఈ అయిదురసములతో యిదుదినములు మర్దించిన అమృతముతో సమానమగును. మినపగింజంతమాత్ర పుచ్చుకొనిన సూచికావాయువులు, శుష్కవాతములును, సర్వాంగవాయువులును పక్షవాతములును, పారిపోవును. ఇది సూతికాభరణము.

8. వాతరాక్షస

సీ. తామ్రలోహసువంగతారభస్మసువర్ణ భస[illegible] యు
కాం[illegible] ంధకములు కఫరిసేపాళిముల్ సమ[illegible]
క[illegible] టు త్రి[illegible] ముల మ[illegible] ంచికుప్పె నమరగ బ
[illegible] ట్టి [illegible]ప [illegible]ట్టి యి[illegible] కచుట్టునుబోసి యిష్టముగ
పదునా[illegible] ఖ పక్వంబుగావండి దేహానుపానంబు తెలిపినొంది
గీ. అడ్డిగెత్తునుపూటకు నమరనిడిన వాయురోగంబులన్నియు వదలిపోవు
శోభలును కాసశూలలు సొంపులగుచు| వాతరాక్షసమిదియును వాడిగలది
విష్ణుబైరాగితోఁజెప్పె విశదముగను.

తా. తామ్రభస్మమును, తగరభస్మమును, లోహభస్మమును, వెండిభస్మమును, బంగారుభస్మమును, పాదరసమును, కర్పూరమును, ఇంగిలీకమును, సింధూరమును, భ్రికభస్మమును, కాంతమును, గంధకమును, పాలతుత్తమును, నేపాలశొంఠి పిప్పలిమిరియాలును, రసముదీసి మర్దించి గాజుకుప్పెలోను పెట్టి కుప్పె కుండలోపె[illegible] కుప్పెచుట్టు యిసుకబోసి పదునారుగడియలు వండి దేహము అనుపానము గురెరిగి ఔషధము అడి

గెత్తు పూటకిచ్చిన వాయురోగములు మానును శోభలును శ్వాసలును శూలలును మానును వాతరాక్షసము ఇది మహా వాడిగలది.

69. ఆనందభైరవి.

సీ. చక్కనిహింగుళ చనుబాలనుడికించి పాళ్ళురెండుబెట్టి పగిదిగాను
శుద్ధిచేసినయట్టి శూద్రినాభియుపాలు పండుటంకనమొక్క పాలునల్ల
మిరియాలునొకపాలు మేలుగాజేరిచి జాజిఫలముపాలు చక్కగాను
నెమ్మికల్వమునను నిమ్మపండ్లరసాన మర్ధించిమాత్రలమరగఁజేసి
గీ. మూఁడుదినములునిచ్చినముదముమీఱకడుపునొప్పు గ్రహణులుకఫములడగు
బలిమిగలిగించు నానందభైరవమున| విష్ణుబైరాగితోఁజెప్పె విశదముగను.

తా. ఇంగిలీకము చనుబాలనుడికించి అదిరెండుపాళ్ళు శుద్ధిజేసిన శూద్రినాభిపాలు, శుద్ధిజేసిన వెలిగారమొకపాలు, నల్లమిరియములొకపాలు, జాజికాయ ఒకపాలు ఇవియన్నియు కల్వములోఁబోసి నిమ్మపండ్లరసమున నొకదినము మర్దించి మాత్రలుచేసి దినత్రయము ఈయౌషధము పుచ్చుకొనిన కడుపు నొప్పులు, గ్రహణిరోగములును మానును.

70. సన్నిపాతభైరవి.

సీ. బంగారురేకులంబరగెడుతాళక మొకపాలుబెట్టిన నొప్పుగాను
పార్వతివీర్యము పాలుమబెట్టియు సూతంబునొకపాలు సూటిగాను
మూఁడుపాళ్ళనునాభి ముదమొప్పగాఁబెట్టి యొజ్జనిమణిశిలయేకపాలు
పొంగినటంకంబుపాసఁగనొకపాలు నిన్నిటికిసమమ్ము హింగుళమును
నెమ్మిశుద్ధినిజేసి మ్మపండ్లరసాన రెండురోజులునూరి రేయుఁబవలు
ఓమంపురసమున నొకరోజుమర్దించి యంత్రానజాముసేపమరవండి
పూటకుచిన్నము పుచ్చుకొనుచున్న దగ్గనుహిక్కయు దాపములును

గీ॰ కడుపునొప్పులనుమాన్పుకఫములణఁచు|విషమజ్వరములు దోషముల్వీరిగి
సన్నిపాతము భైరవిసంఘులణఁచు| విష్ణుబయిరాగితోఁబల్కె విశదముగ. సు.

తా॰ బంగారుతో సమానమయినటువంటి తాళకము ఒకపాలు ఉంచి గంధకము ఒకపాలు పెట్టి పాదరసము ఒ పాలు మూఁడుపాళ్ళు నాభియుంచి, మణిశిల ఒకపాలు, పొంగించి వెలిగారము ఒకపాలు వీని అన్నిం యెత్తు నింగిలీకముంచియివి యన్నియు కల్వములోనుంచి నిమ పండ్లరసాన రాత్రి బవళ్లు రెండురోజులు నూరి చిత మూలంసాన ఒకదినము మర్దిం డోలాయంతా న వండి పు పూటకు ఔషధ పుచ్చుకొనిన దగ్గును, హిక్కయును, తల ప్పియు ఎము ను, క ొప్పులు మాన్పును. కఫరోగములును, మజా ులు. ామును. ఇది సన్నిపాతభైరవి.

71 షడ్గుణము.

సీ॰ ఒకపాలుసూతము నొకపాలు సము నొకపాలుగంధక మొప్పగాను
మూఁడుమూఁడునుపాళ్ళు ముదమొప్పగాఁజేసి కల్వానమర్గించి గట్టిగాను
కుప్పెలోఁబోసియు కుప్పెకుండనుబెట్టి యిసుకచక్కగఁజుట్టియెసఁగఁజేసి
కుండపొయిమీఁదను కుదురుగానిల్పియు గడియగడియమంట కమముగాను
వేయ షడ్గుణమది వేగమునయిపోవుందు శీతలమున దీయ శీఘ్ర గను
ఔషధంబునుదీసి యల్లపురసముతో కుప్పెగాఁజే. యుఁ గూగ ోడ
కన్నె కోమలిపాడి కలియంగఁబోసియు నావునేతముఃది యడ్డిగెత్తు
గీ. అనుభవించినవ్యాధులుహతములౌను|చర్దిరోగముతుయలు శ్లేష్మములు మొుల
ఉబ్బుపాండువులుదరము లుండవెరము| విష్ణుబైరాగితోఁజెప్పెవిశదముగను.

తా॰ ఒకపాలు పాదరసము, ఒకపాలు సీసము, ఒకపాలు గంధకము, ఈమూడును మూడుపాళ్లుచేసి కల్వములోనుంచి,

మర్దించిన చూర్ణము గాజుకుప్పెలోబోసి కుప్పెకుండలోబెట్టి యిసుక కుప్పెచుట్టుబోసి కుండపొయిమీద బెట్టి పదిగడియలు మిక్కిలిగామంటబెట్టిన షడ్గుణమైయుండును. చల్లారినతరువాత కుప్పెతీసి చిల్లిగొట్టి ఔషధముతీసి అల్లపురసాననూరి కుప్పె చేసి యీఔషధములో కన్నెకోమలిచూర్ణము కలిపి ఆవునేతిని అనుపానముచేసి అడ్డిగెతు ఔషధము అనుభవించిన వ్యాధులు హరించిపోవును. చర్మి [illegible]గములు, క్షయరోగములు, శ్లేష్మ రోగములు, ఉబ్బు, పాండువును ఉదరములు మొదలయిన రోగ[illegible]లు మానును.

72. సూతాదిలోహము.

సీ. దరదపారదలోహ తామ్రాభ్రసింధూర కర్పూరకాంతము గంధకమును
కరకకాయపొడిని గల్పియుపాలును అని రసంబుల నది[illegible]దినము
అల్లపురసమును ననుపానమునుజేసి పూటం చిన్నము పుచ్చుకొన్న
అ వ్యాధులబట్టి హతమునుజేయును దేహమారోగ్యమై తేజరిల్లు
గీ. అమరులందరికమృతమె యబ్బినట్టి శిలను సూతాదిలోహము నిట్లుజేయం
మూలరోగంబులకునిది మూలమనుచు| విష్ణువైరాగితో బల్కెవిశదముగను.

తా[illegible]ంగిలికమును, దరసమును, హాము[illegible] తామ్ర భస్మము[illegible], అభ్ర[illegible]భస్మమును, సింధూర[illegible]ను, కర్పూరము ను, కాంతమును, గంధకమును, కరకకాయలచూర్ణము ఒక పాలుగల్పి చిత్రిమూల[illegible]నగల్పి అల్లపురసమున అనుపాన ముజేసి పూటకు చిన్నమొత్తు ఔషధముచొప్పున పుచ్చుకొనిన అ[illegible]రోగములు కొట్టివేయును. దేహము ఆరో[illegible]

గల్గియుండును. దేవతలకు అమ తమువంటిది. ఈ మియ దు
సూతాదిలోహము అని విష్ణుమూర్తి బయిరాగితోఁ జెప్పెను.

73 వైష్ణవీరసము.

సీ. వసనాభిదచ్చియు వెసపా గానుంచి యింగిలీకముపాలు నిడగవల
కటుకరోహిణిపాలు కటుక త్రికములును నగ్నిరసమునూరి యదిదినం...
ఒకజాముయంతొ్రిన నొనరంగవండిన వై రసమవు వయినముగను
అడ్డిగెత్తుమా లమరంగజేసియు రేబవల్ మాత్రిలు రెండువేయ
గీ. విష్ణుకాం్రింతకషాయము వీటితోన| ఆరునొకరోజుమాత్రిలు హా చేసి
కొన్ననురోగము బూనవెరచు విష్ణుబె గితోబల్కెవిశదముగను.

వసనాభి కపాలు, ంగి కము పాలును కటు
క హిణి ఒకపాలును, శొ ఠి ఏప్పలి మిరియాలును
న యు చిత్రమూలర. న చి ఒకజా డోలా తా
నవండి వై వీరస వు. డ్డగెత్తు మాత మాణ చెసి
రేవుఓ టె మాపుఓ టి ర జునకు రెండేసిచొప్పున మ త
షాయము నేడురోజులు హద్దుచేసి యిచి నాన గ
ములు వెరచును.

74 మేహాంతకరసము.

సీ. ముత్యభస్మంబును ముందుగానొకపాలు పగడభస్మము రెండు పాళ్ళనుంచి
తామ్రిభస్మంబును తగమూడుపాళ్ళను నాగభస్మంబును నాల్గుపా
అమరగాదగులోహ మైదుభాగంబులు కాంతమారునుపాళ్ళ(కమమాగాను
ఆరొ కభాగము వభ్రిసింధూరమ్ము వంగమెన్మిదిపాళ్ళు వరుసగాన
కల్వాములోనుంచి కచ్చూరరసమున నుప్పిబూరుగ చెరకునీ కసవ
అయిదుదినంబులు ననువుగా పూటకడ్డిగయెత్తుప్రమ్మకొ
వాతంబు శ్లేష్మంబు వ్యంబు మరిపాండుత గములను నాశంబునొందు

గీ. మూత్రకృచ్ఛ్రలు మేహముల్ మూర్ఛమొదలు, సకలవ్యాధులు మానంగఁజాలి
యుండు । మేటి మేహాంతకరసమ్ము మేలునిచ్చు, విష్ణుబైరాగితోఁబల్కె
(విశదముగను)

తా. ముత్యాలభస్మము ఒకపాలు పగడభస్మము రెండుపాళ్లు తామ్రభస్మము మూడుపాళ్లు సీసభస్మము నాల్గుపాళ్లు లోహము అయిదుపాళ్లు కాంతము ఆరుపాళ్లు అభ్రకసింధూరము ఏడుపాళ్లు, తగరభస్మము యెనిమిదిపాళ్లు, ఇవి అన్నికల్వములో ఉంచి కర్పూరరసమునమూరి ఉప్పిరసమును, బూరుగరసమును చెరుకురసమును, ఉస్తి ఆకురసమును ఈ అ దు రసముల మర్దించి పూటకు అడ్డిగెత్తు ఔషధము పుచ్చుకొనిన వాతమును, పైత్యమును, శ్లేష్మమును వణకు రోగములును పా డురోగములును, క్షయరోగములును పోవును. మూత్ర కృచ్ఛరోగములును, మేహరక్త రోగములును, మూర్ఛలును సమస్త రోగములును, మానునటువంటి అధి రములు లదు. ఈమేహాంతకరసము చాలమేలుచేయును. అని విష్ణుమూర్తి బయిరాగితో విశదముగాఁ బలికినా డు.

75 కాలకూటరసము

సీ. రుద్రిలు – భియురుసులును దరదము ఋతువులు సూతము రూఢిగాను
దాతలుదాళ దాతువ్రువస్తువుల్ పార్వతివీర్యము బ్రాణాలను
షడ్రిచిమణిశిల సంధియు త్రిఫలము కరకంఠనేత్రముల్ లును
నూ చంద్రిడు శుద్ధి నప ము వేడిటంకణమును వేదములను
పంచమూలరసానపంచదినమ్ములు ంచినంజాలమహిమగలదు

కాలకూటరసంబుగలిగెనటంచును గరళకంఠుడు మెచ్చెఘనముగాను
ఆర్ద్రకశొంఠిరసాన్వితౌషధమును ననుదినమును దీనిననుభవింప
గీ. గళపురోగముగవలునుగండమాల,వాయువులుక్షయలు సంధులువాంతిజాడ్య
పక్షఘాతంబుతాపముల్ పారిపోవు, విష్ణుబైరాగితోబల్కె విశదముగను.

తా. పదకొండుపాళ్ళునాభిఉంచి ఏడుపాళ్ళు ఇంగిలీకము పాదరసము ఆరుపాళ్లుంచి తొమ్మిదిపాళ్ళుతాళకముంచి ఎనిమిది పాళ్లు తామ్రభస్మ ంచి అయిదుపాళ్లు గంధకముంచి ఆరుపాళ్లు మణిసిలయుంచి మూడుపాళ్ళు కరక తాడి యుసిరికలు మూడుపాళ్ళు శొంఠి పిప్పలి మిరియాలు రెండుపాళ్లు నేపాలమును ఉంచేది నా పాళ్ళు పొంగించిన వెలిగారము చిత్రమూ మును జిల్లేడువేరును ములగవేరును వరగోగువేరును దుష్టపువేరును అల్లపురసమును ఈరసాలను అయిదుదినములుమర్దించిన మహిమగల కాలకూటరసము ఘనమైనటువంటిదని ఈశ్వరుడు మెచ్చెను. అల్లపురసమును శొంఠిరసమును అనుపానము జేసి యీయౌషధమును నిత్యమును అనుపానముచేసి పుచ్చుకొనిన గళరోగమునుదగారోగములును గండమాల రోగములు వాయువులు క్షయలు సన్నిపాతములు పక్షవాయువులును పములును వాంతిజాడ్యములును ఈరోగములన్నియు పోవునని విష్ణుమూర్తి బయిరాగితోబలికినాడు.

76 యోగినీరసము.

సీ. హరుని వీర్యమ్ము నమరశిలగంధము నాభియుసిరికయు నాగసరము
తాడిపిప్పలిమిర్య తాళకటంకణాల్ సమరసగాజేసి సరిగనివియు

వీటికిసగముగా విరియునేపాళము లలిభృంగి నిమ్మపండులరసాన
నాల్గువిధమ్ములు నయముగానూరియూ మాషమాత్రలు చేసిమంచిగాను
గీ. వహ్నిరసమున నిచ్చినవాయువులును,కుటిలమెడలించిరోగముల్ కూలిపోవు
పర్తిజల కీరసమెప్పు ఘుప్రాణపదము, విష్ణుబైరాగితో(జెప్పె విశదముగను

తా. పాదరసమును, అమరశిలగంధకమును, నాభియు ను, ఉసిరికపప్పును, కరకకాయలును శొంఠియు తాడికాయ లును పిప్పళ్ళను మిరియములును వెలిగారమును ఇవిసమముగా జేసి వీటికి అరసగము నేపాళములుంచి గుంటకలగరాకు రసము నను నిమ్మపండ్లరసమునను నాలుగురోజులు ఈరసముననూరి మాత్రలుచేసి వహ్నిరసముచేతను అనుపానముచేసియిచ్చిన వాయురోగములును కుటిలము పడగొట్టివేయును. రోగములు కూలదీసివేయును. మానవులకు ఈయోగినీరసము ప్రాణపదము వంటిది. అని విష్ణుమూరి బైరాగితో విశదముగాబల్కినాడు.

77. లోహరసాయనము.

కత్తితుప్పతుల ... గంధకమ్ము లమ్మ రజతమ్ముతులమును రసముతులము
కల్వంబులోనుం కలగరరసము సాంబ్రాణిరసమును సరసముగను
వజ్రవల్లిరసమ్ము వహ్నిగజ్జెయను కలబందయల్లము కాకరాకు
పెసనీరసంబుల విడువకుండగచాల రెండురోజులునూరి రేయు(బవలు
అదిబిళ్ళవలెజేసి యార్చిపెర్తిమిద(బెట్టి ప్రమిదగప్పియుమన్ను పబలరాచి
గజ పొద్దుపుటమ్ము ఘనముగావే శీతలంబున(దీసి శీఘ్రముగను
మునురసంబులనూరి ముదము రం ననుదిన వథ మడిగెత్తు
గీ. అనుభవించినజ లమనమృతమవు ,మూలవ్యాధులుమాను నుమా ...మునిచ్చు
... లోహరసాయనం బింపు వి... బైరాగితో బల్కె విశదముగను.

తా. కస్తూరిచూర్ణము పాలు, గంధకముపాలు, వెండి చూర్ణముపాలు, పాదరసముపాలు, ఇవి కల్వములోనుంచి గుంటకలగరాకు రసమునను సాంబ్రాణిఆకు రసమునను నల్లేరురసమునను చిత్రమూలపు రసమునను గలజేరుఆకు రసమునను కలబందరసమునను కాకరాకురసమునను ఇన్నిరసములు రెండురోజులు రాత్రిందివములు మర్దించినూరి ఔషధము బిళ్ళగాజేసి పత్రిమిదలో బెట్టి మీదను ప్రమిదగప్పి మన్ను దానిచు ˙గప్పి గజముపొడవున పుటము వేసి చల్లారినతర్వాత దీసి ము .. గా నూరిన రసములను మరలనూరి నిత్యమును అడ్డిగెత్తు ఔష ముచొప్పున పుచ్చుకొన్న వారికి అమృత తో సమానమవును. మూలవ్యాధులనుమాన్పి సంతోషమునిచ్చును. లోకమందున లోహరసాయన మిదియని విష్ణుమూర్తి బైరాగితోఁ బలికినాడు.

78. పత్రితాపలంకేశ్వరము.

సీ. పారదాభ్రక లు పార్వతివీర్యము మూడుమూడగుపాళ్లు మురదు గర దూడరేణముగాల్చి తోడనెభస్మము హరనేత్రములతోడ నమరనుంచి తగభస్మమునుచేసి దగవేదములసరి త్రివిధసంఘులుజేసి తీ లోహ శూ నా యందెచ్చి శుద్ధిగాఁజేసిరుం ఐనువులుగా జే.. ఐదుసగాను నెమ్మి .. న నిర్గుండిరసమున మర్దించియొక డు మాపురేపు గురివింద ల గురిగా మాత్రలు సల్పిసేవించిన జనులకెల్ల
సర్వ పాతంబులం సమసి యెడునన్ని సప్తజ్వరంబుల ంహరించు
గీ. శిర ంబునువిడిపోవు శీఘ్ర ముగను కఠినరోగములను కడకు లు
తేవలు శ్రీపత్రితాపలంకేశ్వరంబును, .. రాగితో బల్కె విశదముగను

తా. పాదరసమును, అభ్రికమును, గంధకమును, ఈ మూడు మూడుపాళ్ళవును. పాలుకుడుచుచున్న దూడ రేణము కాల్చినభస్మము మూడుపాళ్ళు, శంకభస్మము నాలుగుపాళ్ళు, మూడుపాళ్ళు లోహము, శుద్ధిజేసిననాభి యెనిమిదిపాళ్ళు, ఈ వస్తువులు కల్వములోనుంచి వావిలాకురసమున నొకదినము మర్దనచేసి గురివిందగింజవలె మాత్రిలు చేసి పుచ్చుకొనిన మనుష్యులకు సన్నిపాతములును అన్నియుపోవును. ఏడుజ్వరములను కొట్టివేయును. శీతలము వదలిపోవును. కఠినరోగములను కొట్టివేయును. కేవలము ప్రాణమును ప్రతాపమును కలిగినటువంటిదని ఈపత్రితాపలంకేశ్వరము, ఇంత మహిమగలదని విష్ణుమూర్తి బైరాగితో విశదముగాఁ బల్కినాడు.

79. కాంతవల్లభరసము. *

సీ. సొంపైనకాంతము షోడశభాగముల్ పటిమలోహముపాళ్ళుపదియునాల్గు
మంచిమండూరము మరద్వాదశాంశము లభ్రకంబు పాళ్ళు నారునాల్గు
నెన్నికతామ్రము నెనిమిదిపాళ్ళును నెఱ్ఱనిమణిశిల యిమ్మిదియును
పచ్చిటంకణమును పాళ్ళునునాలుగు వెండిభస్మముపాళ్ళు వెలయురెండు
బంగారుభస్మము పాలది [illegible] టి ఈశ్వరవీర్యము నిన్నియెత్తు
గంధకమంతియు కల్వంగవలయును హంసపాదిలసాన నరయనూరి
గాజుకుప్పెను బెట్టి ఘనముగకుప్పెలో గురిగనిసుక [illegible]సి కుప్పెఁబెట్టి
గీ. సప్తదినములు వండిన సరసముగను, కాంతవల్లభ సమవు కాంతిగ
సకలవ్యాధులనెల్లను సంహరించు, విష్ణుబైరాగికి బల్కె విశదముగ.

తా. కాంతము పదునారుభాగములు, లోహము పనాలుగుభాగములు, మండూరము పండ్రెండుభాగములు, అ

భ్రికము పదిపా. తామ్రభస్మ మెనిమిదిపా. రక్తమణిశిల ఆరు భాగములు, పచ్చివెలిగారము నాలుగుభాగములు, వెండిభస్మము రెండుభాగములు, బంగారుభస్మ మొకపాలు, ఈవస్తువుల యెత్తు పాదరసము, గంధకము పాదరసముతో సమానముగ నుంచి యిది హంసపాదియాకు రసమున మర్దించి ఈఔషధము గాజుకుప్పెలోనుంచి కుండలో నిసుకపోసి గాజుకుప్పెతో ఇసుక మధ్యనుంచి యేడురోజులువండిన ఈ కాంతవల్లభరసము సమస్తరోగములను కొట్టివేయును. అని విష్ణుబైరాగి విశదముగా బలికినాడు.

80 మృతోద్ధాపనరసము.

సీ. తామ్రటంకణలోహ తాళకభస్మముల్ మణిశిలగరళము మస్తకమును
అభ్రికనాభులు నమరశిలయుసజ్జ కారముయవసద్య క్షారములును
పంచలవణములు పాషాణములుమూడు చెంగల్వకోష్టును శివునివీర్య
కటుకత్రిరసముల కలయంగమర్దించి కుప్పెలోపలనుంచి కూర్మితోడ
వాలుకంబునజాము వరుసగావండియు కలువంబునందుంచి కలియనూరి
మత్స్యమెనోప్ఫతును మాయూరమజకూర్మ పిత్తముల్ గల్పియు ప్రీతిగాను
దినమన్నిటదగమర్దించి దానినిదీసి గురువిందలంబలె గుటిగజేసి

గీ. అల్లమనుపానమున నిదియనుభవింప, నన్నిరోగములనుబాపియాయువిచ్చు
ఇదిమృతోద్ధాపనరసమై యిలనుజెలగు, విష్ణుబైరాగితో బల్కె విశదముగను.

తా. తామ్రభస్మము, వెలిగారము, లోహము, తాళక భస్మము, మణిశిలయు, గరళము, మస్తకియు, అభ్రికము, నాభియు, అమరశిలగంధకము, సజ్జాకారము, యవక్షారము, సద్యాక్షారము, సైంధవలవణము, సౌవర్చలవణము, సముద్ర

లవణము, బిడాలవణము, కాచలవణము, ఇవి అయిదును, ఉల్లి పాషాణము, గౌరీపాషాణము, దొడ్డిపాషాణము, చెంగల్వకోష్టు, పాదరసము, శొంఠి, పిప్పలి, మిరియాలురసమును తీసి నూరి కుప్పెచేసి యిసుక కుండలోబోసి ఈ గాజుకుప్పె కుండలో నుంచి జామువండి కల్వములోనుంచి చేపచేదు, దున్నపోతు చేదు, నెమలిచేదు, మేకచేదు, తాబేలుచేదు, ఈ చేదులుగల్పి చిత్రిమూలరసమున ఒకదినము మర్దించి గురివెందపూసలంత మాత్రిలుచేసి అల్లపురసము అనుపానముజేసి పుచ్చుకొనిన అన్నిరోగములను కొట్టివేసి ఆయువునిచ్చును. ఈఔషధము మృతినొందుటకు సిద్ధముగనున్నవారిని బ్రతికించును అని చెప్పినారు.

81. పూర్ణచంద్రోదయము.

సీ. పాదరసంబును ఫలములునెనిమిది బంగారుభస్మము ఫలమునొకటి
పార్వతివీర్యము ఫలములుపదునారు నివిమూడుకల్వాన నిడుచుమరియు
కలబంతరసమున గట్టిగామర్దించి గాజుకుప్పెనుబెట్టి ఘనముగాను
వలయుభాండమ్మున వాలుకంబునుపోసి కుప్పెవాలుకమధ్య కూర్చిపిదప
భాండముపొయిమీద బాగుగానుంచియు మందవేదాగ్ని చే మంటనిడుచు
మూడుదినమ్ములు ముదమొప్పవండిన మంకెనపువ్వుసమయియుండు
శీతలంబునదీసి శీఘ్రిముగను కుప్పె విడజేసిమందును వెలయజేర్చి
గీ. ఆర్ద్రికరసంబుతోగల్పి యౌషధమును, ప్రజలుదిన్ననువీర్యముప్రిబలమగును
పూర్ణచంద్రోదయ మెపుడుపూజ్యమనుచు, శిష్టుబైరాగితో బల్కె విశదముగను

టీ. పాదరస మెనిమిదిపాళ్లు, బంగారుభస్మము పాలు, గం. కము పదునారుపాళ్లు ఈ మూడును కల్వమునసుంచి కల

బంద రసమున నూరి గాజుకుప్పెలో నుంచి గట్టికుండలో నిసు కబోసి యీగాజుకుప్పె యిసుక మధ్యనుంచి యీకుండ పొయి మీదనుంచి మందముగాను వడిగాను మంటవేసి యీలాగున మూడురోజులు రాత్రింబగళ్ళు వండిన మంకెనపువ్వుతో సమానమైన కాంతిగానుండును చల్లారిన తర్వాత తీసి కుప్పె చిట్లగొట్టి ఔషధము నొకపళ్ళెగవ్వలోనికి కూడతీసి కుప్పె చేసి అది అల్లపురసము అనుపానముచేసి ఆయౌషధము తిన్న వారికి వీర్యవృద్ధి యవును. ఈపూర్ణచంద్రోదయము మహా పూజ్యమయినటువంటిదని విష్ణుమూర్తి బైరాగితో విశదముగ బల్కినాడు.

82 హేమరజతరసాయనము.

సీ. కాంచనంబుఫలమ్ము ఖడ్గముఫలమును రజతముఫలమును రసముఫలము
పార్వతివీర్యము ఫలములునాల్గును నివికల్వమునసుంచి యింపుగాను
వజ్రివల్లిరసాన వహ్నిరసమ్మున నొకరోజుమర్దించి యుచితముగను
మూసలోబెట్టియు మూతమీదనుగప్పి గజపుటమువేయ గట్టిగాను

గీ. హేమరజతరసాయన మెచ్చుగాను, అడ్డిగెత్తౌషధముదిన మనుభవింప
జడిసిపోవునురోగముల్ జనముగాను, విష్ణుబైరాగితోబల్కె విశదముగను.

తా. బంగారము పాలు కటారిచూర్ణము పాలు వెండి చూర్ణము పాలు పాదరసము పాలు గంధకము నాలుగుపాళ్ళు ఇవి కల్వములోనుంచి నల్లేరు రసమును చిత్రమూలపు రసమును ఈరసములను ఒకదినము మర్దించి మూసలో నీయౌషధము పెట్టి పయిని మూతవేసి గజపుటమువేసిన హేమరజత రసాయ నము అనుపేరుగలది అడ్డిగెత్తు ఔషధము పూటకు పుచ్చు

కొనిన రోగములు జడిసిపోవును అని విష్ణుమూర్తి బైరాగితో విశదముగా బల్కినాడు.

83. పైత్యాంతకరసము.

సీ. ఖర్జూరఫలమున కాంతియా వస నాభి ఘనమైనగరళము గంధకమును
సూతంబుహింగుళిశుద్ధి నేపాళము సొంటిపిప్పలియును సొంపుగాను
అక్కలకఱ్ఱయు నాభీనుమిరియాలు వెలిగార మొకపాలు వేయవలయు
ఒనరవావిలిచేత నొకనాడుమర్దించి కలగరతో రోజు కలియనూరి
జంబీరరసమున జాముమర్దించియు మాసంబుసరిగాను మాత్రజేసి
మాపు రేపును రెండుమాత్రలుచొప్పున మూడురోజులలోన ముఖ్యముగను
ఆరుసంధులు మానువరపు శీకవిషంపు జ్వరములు వ్యాధులు విరిగిపోవు
గీ. వాయువులు పైత్యవణకులువదలిపోవు, గుల్మరోగంబులన్నియు గూలిపోవు
నిదియు పైత్యాంతకరసమైయిలనుమించె, విష్ణుబైరాగితో బల్కె విశదముగను

తా. ఖర్జూరపుపండ్లతో సమానమయినటువంటి వస నాభియు గరళమును గంధకమును పాదరసమును ఇంగిలీక ను శుద్ధిచేసిన నేపాళమును శొంఠియు పిప్పళ్ళును అక్కలక యు ను నల్లమందును మిరియాలును వెలిగారమును వావిలాకు రస మున ఒకరోజును ఒకదినము గుంటకలగరరస తోను మర్దిం చి నిమ్మపండ్లరసమున జాముమర్దించి మినపగింజవలె మాత్ర లుజేసి ప్రొద్దున ఒకటియు సాయంకాలమునందు ఒకటియు నీ వ్రికారమిచ్చిన ఆరుసన్నిపాతములును విషజ్వరములును వ్యా ధులన్నియుమానును. వాయువులును పైత్యరోగములును పోవు ను గుల్మరోగములునుపోవును. ఇది పైత్యాంతకరసమని విష్ణు మూర్తి బైరాగితో విశదముగా బల్కినాడు.

84. హిరణ్యగర్భరసము.

సీ. బంగారమును వెండిపగడాలు మణిశిల తాళకచక్రాంగ తాళకములు
ఆజదుగ్ధమునుబోసి యరజామునూరియు వజ్రమూసనువై చివరుసగాను
పొడవైనపుట మొండుపొందుగావేసియు తీసిపాలను నదితిరుగనూరి
చక్కెరతగఁగల్పి సరిగసేవించిన కఫపిత్తద్వంద్వరోగములుమాను
గీ. శుక్లమేహమువాతముశూలలన్ని, శిరపురోగములునుబోవు శీఘ్రముగను
కలినిదగుచుండునుహిరణ్యగర్భరసము, విష్ణుబైరాగితోఁబల్కె విశదముగను.

తా. బంగారము, వెండియు, పగడములు, మణిశిలయు తామ్రము, కటుకరోహిణియు, తాళకము, మేకపాలుపోసి నాలుగుగడియలు మర్దించి వజ్రపుమూస అనగా ఘట్టమన్న నసకట్టి ఆర్చి మూసలోనుంచి గొప్పపుటము వేసి తీసి తర్వాతను పాలతోనూరి పంచదార కలుపుకొని పుచ్చుకొన్న వారికి శ్లేష్మరోగములును, పైత్యరోగములును, ద్వంద్వరోగములును మానును. శుక్లమేహములును, వాతములును, శూలలును, శిరోరోగములును పోవును. కలియుగమునకు ఈహిరణ్యగర్భరసము భుక్తిముక్తిని కలిగించునని విష్ణుమూర్తి బైరాగితో బలికినాడు.

85 శ్రీలక్ష్మీనారాయణరసము.

సీ. శ్రీఖండమున తామ్రమశిఖిదుగ్ధటంకణ తాళకములనైదుతప్పకుండ
నూటిమార్గములను శుద్ధులుచక్కగా సల్పిజాగ్రతగానుజనులుమీరు
కల్వములోనుంచి గలిజేయురసమున రెండురోజులునూరి రేయుబగలు
జాముయంత్రమునను సరిపండిమాత్రలు జేసిపూటకును రెండేసితిన్న
గీ. శీతజ్వరములకెల్లను శీఘ్రముగను, గట్టిగాబట్టుకొను వానిగర్వమణచి
లక్ష్మినారాయణరసంబు లక్షణంబు, విష్ణుబైరాగితోఁబల్కె విశదముగను.

తా. గంధకము, తామ్రభస్మము, మైలతుత్థము, వెలి గారమును, ఈఅయిదు సమభాగములుజేసి ఇవి జాగ్రత్తగా శుద్ధులుచేసి కల్వములోనుంచి గలిజేరురసమున రెండురోజులు రాత్రింబగళ్ళు నూరి, ఒకజాము డోలాయంత్రమున వండి మాత్రలుచేసి పూటకు రెండేసిచొప్పున నిచ్చినయెడల చలి జ్వరముల మదమును అణచివేయును. లఘుతరమయినటువంటిది. ఈలక్ష్మీనారాయణరసమును ఇంత మహిమగలదనివిష్ణుమూర్తి బైరాగితో విశదముగా బలికినాడు.

86. బ్రహ్మాస్త్రరసము.

సీ. పాషాణములుమూడు పాలతుత్థమునాభి అమరశిలయు గంధకాభ్రకములు
మణిశిలదరదము మంచినేపాళము సజ్జకారసైంధవ సద్యక్షార
లఘుతరంబగుబిడా లవణముమిరియాలు యవక్షారటంకణా లందముగను
మాయూరతుత్థము మంచియింగువయును ఈశ్వరవీర్యము నిన్నిమెత్తు
అరపదిరోజులు ఆర్ద్రికవహ్ని సురసములమర్ధించి రాత్రిపగలు
నొకనాడుయంత్రాన నొగివండితీసియు మాయూరభాగసు మత్స్యకూర్మ
సర్పజంబుకముల సమపిత్తముల్గొని నూరిబరిణబెట్టి తోరముగను
గీ. కత్తివాకేసి బ్రహ్మకపాలమందు, బెట్టిరాచినరోగముల్ బెదరిపోవు
అధికబ్రహ్మాస్త్రరసమిది యవనియందు, విష్ణుబైరాగితోబల్కె విశదముగను.

తా. ఉల్లిపాషాణమును గౌరీపాషాణమును నెల్లిపాషాణ మును పాలతుత్తము నాభియు అమరసిలగంధకమును అభ్రిక మును మణిశిలయును ఇంగిలీకమును నేపాళమును సజ్జకారమును సైంధవలవణమును సద్యాక్షారమును బిడాలవణమును మిరి యాలును యవక్షారమును వెలిగారమును మైలుతుత్తమును ఇంగువయు ఇన్నివస్తువులయెత్తు పాదరసమును అయిదురోజులు అల్లపురసమును చిత్రమూలరసమును అయిదుదినములు రాతి

బవలు మర్దించి ఒకదినము డోలాయంత్రమునవండి తీసి నెమలి చేదును మేక చేదును తాబేటిచేదును పాముచేదును నక్క చేదును ఈచేదులతో మర్ధించి రాగిబరిణెలోనుంచి బ్రహ్మరంధ్రమందు పైని కొంచెము క త్రిపోట్లు వేసి ఆయౌషధము బెట్టిరాచిన రోగములు బెదరిపోవును. అధికమైనటువంటి బ్రహ్మాస్త్రరస మను పేరుగలదని విష్ణుమూర్తి బైరాగితో విశదముగా బలికినాడు.

87 రాజౌషధము.

సీ. పాషాణములునల్లి పాషాణమునుగౌరి పాషాణమునురెండు పాళ్లు రెండు
నాల్గురసంబులు నాలుగుపాళ్ళను హరిదళమ్మునుగూడ నమరగాను
తాళక మొకపాలు తామ్రముపాలును మణిశిలపాలును మంచిదిగను
నెల్లిపాషాణము నెరినొక్కపాలును గంధకమునుపాలు గలుపవలయు
కల్వాననవియన్ని గట్టిగామర్దించి ఆపయిమూసలో నదియుంబోసి
ఆపీనుబిల్లయు నాపైనిమూసియు మూకిటిలోబెట్టి మూతగప్పి
గడియదీపాగ్నిని ఘనముగావండిన నరయరాజౌషధంబమరియుండు
గీ. నేలకులుజీలకఱ్ఱయు నివియుదీని | నేతగల్పుక తిన్నను నేర్పుగాను
సుఖమునంగల్గుజాడ్యము స్రుక్కుననుచు| విష్ణుబైరాగితో బల్కె విశదముగను.

తా. ఉల్లిపాషాణమును, గౌరిపాషాణమును, రెండును రెండుపాళ్ళు పాదరసమును, కర్పూరమును, ఇంగిలీకమును, సింధూరమును, నాలుగురసములు నాలుగుపాళ్ళు తాళక మొకపాలును, తామ్రభస్మము పాలును, మణిశిల పాలును, నెల్లిపాషాణముపాలును, గంధకము పాలును, ఈవస్తువులు కల్వమునఁబెట్టి మ.౦చి నల్లమందుమూసచేసి ఆమూసలోపోసి, నల్లమందు కొంచెము బిళ్ళచేసి మూసమీదనువేసి ఆమూస మూకుటిలోఁ

బెట్టి పైని మూకుడు మూసి సీలమన్నునిచ్చి గడియదీపాగ్ని చేత వండిన, అధికమయినటువంటి రాజౌషధమను పేరుగలిగిన సుఖము కలదియౌను. ఈరాజౌషధమునకు ఏలకులును, జీలకఱ్ఱయును, నేతితోఁగలిపి పుచ్చుకొనిన సుఖజాడ్యములు సవాయి మొదలగు రోగములు జ్వరములు మానునని విష్ణుమూర్తి బైరాగితో విశదముగా బల్కినాఁడు.

88 బాలసూర్యోదయము.

సీ. అభ్రకసింధూర మైదుభాగంబులు పార్వతివీర్యము పాళ్ళుమూఁడు
దరదమారున్నపాళ్లు తామ్రముపాలును మదముప్పలోహము మూఁడుపాళ్లు
గవ్వలభస్మము గలిపియునొకపాలు నాభియునుపాలును నయముగాను
పదిజాములును నిమ్మపండ్లరసమ్మున మర్దింపభాస్కరు మహిమఁగలిగి
గీ. బాలసూర్యోదయంబగు బాగుమీర | నల్లమనుపాననుగదిన్న నౌషధమును
అధికరోగాదులంబట్టి హతముజేయు | విష్ణుబైరాగితో బల్కె విశదముగను.

తా. అభ్రకసింధూరము అయిదుపాళ్ళు గంధకము మూఁడుపాళ్ళు ఇంగిలీకము ఆరుపాళ్ళు లోహము మూఁడుపాళ్లు గవ్వభస్మముపాలు నాభి పాలు నిమ్మపండ్లరసముచేతను పది జాములు మర్దనజేసిన సూర్యునితో సమానమయినటువంటిపరాక్రమమునుగలదై బాలసూర్యుఁ డుదయించినట్టుగానే యుండును. ఈఔషధము అల్లపురసము అనుపానముజేసి యిచ్చిన అధికమయినటువంటి రోగములను కొట్టివేయును. అని విష్ణుమూర్తి బైరాగితో చెప్పినాఁడు.

ఇది బైరాగిచేసిన ధన్వంతరివిజయమునం
[illegible]తుర్థాశ్వాసము
పూర్ణము.

శ్రీ శ్రీ శ్రీ